ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -5 పేజీలు - 8 వెల - 03/- గురువారం 30 ఏప్రిల్ 2026

# పనిచేస్తేనే ప్రజలకు చేరువవ్వుతారు



- ప్రత్యర్థి పార్టీ కుట్రలకు కాలం చెల్లింది: సీఎం
- చేసిన అభివృద్ధిని.. తెచ్చిన మార్పును..
- పడిన కష్టాన్ని జనాలకు వివరిద్దాం!
- ఫ్లెక్సీలు, ఫొటోలు, కుర్చీల దగ్గర గొడవలొద్దు
- నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య మంచి అనుబంధం
- క్షేత్రస్థాయిలో రెండు పార్టీల నేతలూ ఇలాగే ఉండాలి
- కేంద్రంతో గ్యాప్ లేదు.. ముమ్ముందు కూడా రాకూడదు
- సీనియార్టీ, సిన్సియార్టీ, సోషల్ రీ-ఇంజనీరింగ్‌తో కమిటీ కూర్పు,
- సమర్థత చూసే లోకేశ్‌కు పదవి
- టీడీపీ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో బాబు వెల్లడి




**అమరావతి, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
గొడ్డలి పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని అనునిత్యం ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అధికారంలో ఉండగా రాష్ట్రాన్ని నాశనం చేసింది చాలక, ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదని, అభివృద్ధి అంటే గిట్టదని చంద్రబాబు దుయ్యబట్టారు. ప్రజలే మన పంథా అని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకుని పనిచేయాలని స్పష్టం చేశారు. టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలతో సీఎం చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకువస్తుంటే, వాటిని అడ్డుకునే ప్రయత్నం ప్రత్యర్థులు చేస్తున్నారని విమర్శించారు. వారు అడ్డుపడుతున్నా మనపై విశ్వాసంతో పెట్టుబడులు రాష్ట్రానికి పెద్దఎత్తున వస్తున్నాయన్నారు. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు కాలం చెల్లిందని స్పష్టం చేశారు. "ఓసీడీ అనేది ఓ వ్యాధి. **మిగతా 2లో...**

# బెంగాల్ బిజెపిదే

- కాషాయపార్టీ తొలిసారి ఆ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం
- ఎగ్జిట్‌పోల్స్‌లో సర్వే సంస్థల అంచనా.. అసోంలో బీజేపీకి హ్యాట్రిక్ విజయం
- తమిళనాడులో స్టాలిన్‌కే మళ్లీ పట్టం.. హంగ్ వస్తే కింగ్‌మేకర్‌గా విజయ్!
- కేరళ పగ్గాలు కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కు పుదుచ్చేరి మళ్లీ ఎన్డీయేదే!



**న్యూ ఢిల్లీ:ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
హోరాహోరీగా సాగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం ఎవరిదనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. గెలుపుకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడుతున్నాయి. అధికార తృణమూల్ 177187, భాజపా 95110 స్థానా ల్లో విజయం సాధిస్తుందని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. టీఎంసీ 125140, భాజపా 146161 చోట్ల విజయం సాధిస్తుందని మ్యాట్రిజ్ సర్వే వెల్లడించింది. పీమార్క్ సర్వే మాత్రం తృణమూల్ 118138 స్థానాలు, భాజపా 150175 స్థానా ల్లో గెలుపొందే అవకాశం ఉందని పేర్కొంది. చాణక్య స్ట్రాటజీస్ కూడా భాజపా వైపే మొగ్గు చూపాయి. భాజపాకు 150160 సీట్లు, తృణమూ ల్ కాంగ్రెస్‌కు 130140 స్థానాలు గెలిచే అవకాశం ఉందని తెలిపింది. **మిగతా 2లో...**

# 150 మీటర్ల ఎత్తులో తుమ్మిడి హట్టి

- మహారాష్ట్రను ఒప్పించే బాధ్యత కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిదే
- సమన్వయం బాధ్యత ఉత్తమ్‌కు అప్పగింత
- ఆదిలాబాద్‌తో పాటు రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలకు
- సాగు, తాగు నీరు : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్‌ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
తుమ్మిడిహట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు **2లో...**

# ఐదుగురు ఐపీఎస్‌లకు పదోన్నతి

## సీనియర్ టైమ్ స్కేల్ హోదా కల్పించిన ప్రభుత్వం




**అమరావతి, ఏప్రిల్ 29** రాష్ట్రంలో 2021, 2022 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐపీఎస్ అధికారులకు ప్రభుత్వం సీనియర్ టైమ్ స్కేల్ హోదా కల్పించింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ హోదా పొందిన వారిలో నవజ్యోతి మిశ్రా, పాటిల్ దేవరాజ్ మనీష్, మండ జావళి అల్ఫోన్స్, మనోజ్ రమానాథ్ హెగ్డే, రోహిత్‌కుమార్ చౌదరి ఉన్నారు. ఈ ఐపీఎస్ అధికారులందరినీ ఇన్-సిటుగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పదోన్నతి పొందినవీరంతా ఏడాది వ్యవధిలో శాఖాపరమైన పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుంది.

# ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే!

- అన్నిటినీ వాట్సాప్ గవర్నెన్స్, మన మిత్ర పరిధిలోకి తేవాలి
- ఈ ఏడాది డిసెంబరు నాటికి అమలు చేయాలి
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకూడదు
- కర్నూలు జిల్లాలో వేగంగా డ్రోన్ సిటీ పనులు
- సీసీ కెమెరాలతో నేర నియంత్రణ చర్యలు
- ప్రైవేటు వ్యక్తుల సీసీ కెమెరాలూ ఆర్టీజీఎస్‌కు అనుసంధానం
- శేషాచలం దావానలంపై ఇంకా వేగంగా స్పందించాల్సింది
- డీజిల్, పెట్రోల్‌పై ప్రభుత్వ చర్యలతో మళ్లీ సాధారణ స్థితి
- రియల్‌టైమ్‌లో అధికారులు స్పందిస్తే సమస్య తలెత్తేదేకాదు



**అమరావతి,ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
ఈ ఏడాది డిసెంబరు నాటికి ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. బుధవారం రియల్‌టైమ్ గవర్నెన్స్‌పై అధికారులతో సీఎం సమీక్షించారు. వాట్సాప్ గవర్నెన్స్, మన మిత్ర పరిధిలోకి అన్ని సేవలూ తీసుకొస్తే ప్రజలకు ఇక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని సీఎం స్పష్టం చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పుడు 1035 ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని, ప్రభుత్వ సేవలన్నింటినీ వాట్సాప్ గవర్నెన్స్ పరిధిలోనికి తీసుకురావడం **మిగతా 2లో...**

# నేడు ఏపీ టెన్త్ ఫలితాలు

- మంత్రి నారా లోకేశ్ ప్రకటన
- నేడు ఉదయం 11 గంటలకు ఏపీ పదో తరగతి ఫలితాల విడుదల
- అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్, యాప్ ద్వారా ఫలితాలు తెలుసుకునే అవకాశం



# కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

- రైతుబంధు ఏమోగానీడ రాహుల్‌బంధు అమలు
- మన అనైక్యత వల్లే ఆమన్‌గల్ మున్సిపాల్టీని కోల్పోయాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కాంగ్రెస్, బీజేపీ నుంచి పలువురు గులాబీ పార్టీలో చేరిక




**హైదరాబాద్‌ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి తెలంగాణను కాపాడుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగా ణ భవన్‌లో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, **మిగతా 2లో...**

# మోదీ హైదరాబాద్ సభ 'జనాగ్రహ సభ'

- మే 10న తెలంగాణలో పర్యటించనున్న మోదీ
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగసభ
- 3 లక్షల మందిని సభకు తరలించే లక్ష్యంలో బీజేపీ శ్రేణులు



**హైదరాబాద్‌ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
మే 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటంచనున్నారు. కేంద్రంలో మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని తొలిసారిగా తెలంగాణకు వస్తుండటంతో, దీనిని ఒక చారిత్రాత్మక విజయ సంకేతంగా మలిచేందుకు రాష్ట్ర బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది **2లో...**

# మంచివాడిని కాను!

- ఇరాన్ వాళ్లు కాస్త తెలివిగా వ్యవహరిస్తే మంచిది: ట్రంప్
- చేతిలో మెషీన్‌గన్ పట్టుకున్న ఏఐ ఫొటోతో పోస్టు



**వాషింగ్టన్/టెహ్రాన్, ఏప్రిల్ 29:** ఇకపై తాను ఏమాత్రం మంచివాడిగా ఉండబోనంటూ ఇరాన్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. అణు కార్యక్రమాన్ని వదులుకుని ఒప్పందం కుదుర్చుకోవడం ఎలాగో ఇరాన్‌కు తెలియడం లేదని పేర్కొన్నారు. **మిగతా 2లో...**

# ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే!

**మొదటిపేజీ తరువాయి**

వల్ల ప్రజలకు ఇబ్బందులు లేని పాలనను అందించవచ్చన్నారు. ఇప్పటివరకూ రాష్ట్రంలో 54 లక్షల మందికి 1.75 కోట్ల సేవలను అందించామని అధికారులు వివరించగా.. ప్రజలకు ఈ సేవలపై అవగాహన కలిగించడం ద్వారా మరింత విస్తృతపరాలని సీఎం సూచించారు. ఇప్పటివరకూ 24 లక్షల మందికిపైగా వాట్సాప్, మనమిత్ర యాప్ ద్వారా సేవలందించామని అధికారులు తెలపగా.. వాట్సాప్, మనమిత్ర ద్వారా ప్రభుత్వ సేవలు పొందటంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఉపగ్రహ సమాచారాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్‌సిటీ ఏర్పాటు తొలిదశ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ఇప్పటికే డ్రోన్ సిటీలో కార్యకలాపాలు చేపట్టేందుకు ముందుకు వచ్చిన ఎనిమిది కంపెనీలకు భూ కేటాయింపులు జరిపామన్నారు. డ్రోన్‌సిటీ మాస్టర్ ప్లాన్ ఖరారైందని వివరించారు. దీంతో ఈ ఏడాది జూలై నాటికి డ్రోన్ సిటీ మొదటి దశ పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా ఏపీలో సీసీ కెమేరాలతో నేర నియంత్రణ చర్యలు చేపడుతున్నామని సీఎం చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలో నేరాలు నియంత్రణలోకి వచ్చాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. మిస్సింగ్ కేసుల ట్రేసింగ్, వాహనాలు దొంగిలించేవారిని కనిపెట్టడం సీసీ కెమేరాల నిఘాతో సులువవుతోందన్నారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలతోపాటు.. మారుమూల ప్రాంతాల్లో ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల సేవలు వినియోగించాలని సీఎం కోరారు.

## కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**

సర్పంచ్‌లు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తిడితే సీఎం రేవంత్‌రెడ్డికి పైశాచికానందమా అని ప్రశ్నించారు. ప్రజల బాధలను చూసి ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఆయనకు శాడిస్టిక్ ప్లెజర్ (పైశాచిక ఆనందం) వస్తుందన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల బాధల పట్ల పైశాచిక ఆనందం పొందుతున్నానని బాహాటంగా చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డిని ఏమనాలని ప్రశ్నించారు. రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో మోసపోయిన ప్రజలు, ప్రభుత్వ అరాచకాల వల్ల అన్యాయానికి గురవుతున్న వర్గాలు ప్రభుత్వాన్ని నిందిస్తుంటే రేవంత్‌రెడ్డి సంబురపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 140మంది గురుకుల విద్యార్థులు చనిపోయినా సీఎం ఏం పట్టనట్టు ఉన్నారని తెలిపారు. కనీసం కోతలు లేకుండా కరెంట్ ఇవ్వలేక పోతున్నందుకు, రైతుల ఖాతాల్లో రైతుబంధు వేయలేకపోతున్నందుకు సిగ్గనిపిస్తుందా? లేదా? అని ప్రశ్నించారు. ధాన్యం రోడ్ల మీద తడిసి రైతులు ఏడుస్తుంటే కనీసం బాధ కూడా అనిపిస్తుందా? లేదా? అని అడిగారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకుండా వారి భవిష్యత్తును రేవంత్‌రెడ్డి గందరగోళంలోకి నెడుతున్నారని విమర్శించారు. విద్యార్థులు కాలేజీ చదువులకు దూరమయ్యే పరిస్థితి కాంగ్రెస్ పాలనలో నెలకొన్నదని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన మంచి పథకమని, బీఆర్ఎస్ కొనసాగించిందని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోతే కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా, విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు హైకోర్టుకు వెళ్తే ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడంతో, కాలేజీ వాళ్లు తల్లిదండ్రుల దగ్గర వసూలు చేసుకోవాలని తీర్పు ఇచ్చిందని వివరించారు. ఇలాంటి తీర్పు వచ్చిన తర్వాత విద్యార్థుల కాలేజీ చదువులు అంధకారంలో కూరుకుపోయినా ప్రభుత్వానికి సిగ్గనిపించడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి వచ్చాక రైతుబంధు పూర్తిగా ఆగిపోయిందనీ, చివరికి రైతన్నలకు యూరియా బస్తాలు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. పండించిన ధాన్యంతోపాటు ఇతర పంటలను కొనుగోలు చేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో రైతుబంధు ఏమోగానీ రాహుల్‌బంధు మాత్రం అమలవుతున్నదని ఎద్దేవా చేశారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకుంటూ కనీసం మహబూబ్‌నగర్ జిల్లాకైనా ఒక్క మంచి పని చేశాడా అన్న విషయాన్ని ప్రజలు ఆలోచించాలని కోరారు. రేవంత్‌రెడ్డి ఎన్నికలప్పుడు అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చి మూడు నెలల్లో అమలు చేస్తామని చెప్పి, 30 నెలల తర్వాత కూడా వాటిని అమలు చేయడం లేదన్నారు. అలాంటి వ్యక్తిని ఏమనాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జి జైపాల్‌యాదవ్, నాయకులు ఉప్పల వెంకటేశ్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, విజితారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచివాడిని కాను!

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పటికైనా వాళ్లు కాస్త తెలివిగా వ్యవహరిస్తే మంచిదని సూచించారు. ఈ మేరకు తాను యుద్ధ క్షేత్రంలో మెషీన్‌గన్ పట్టుకుని నిలబడినట్టుగా కృత్రిమ మేధ(ఏఐ)తో రూపొందించిన ఫొటోను ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్టు చేశారు. అంతకుముందు జర్మనీ చాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్‌పై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నా ఫర్వాలేదని ఫ్రెడరిక్ మెర్జ్ భావిస్తున్నారని.. కానీ ప్రపంచం మొత్తం ఇరాన్ వద్ద బందీ అవుతుందని పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాను ఇప్పుడు చేస్తున్న పనిని.. ఇతర దేశాలు, అధ్యక్షులు ఎప్పుడో చేసి ఉండాల్సిందని వ్యాఖ్యానించారు. కాగా, అమెరికాతో, ఆ దేశ అధ్యక్షుడితో తమ సంబంధాలు బాగానే ఉన్నాయని మెర్జ్ పేర్కొన్నారు. ఇరాన్‌తో యుద్ధం నుంచి ఎలా బయటపడాలో అమెరికాకు తెలియడం లేదని, అయితే ఆ యుద్ధ పరిణామాలను తాము అనుభవిస్తున్నామని అన్నారు.

# నేడు ఏపీ టెన్త్ ఫలితాలు

ఏపీలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్యమైన అప్‌డేట్. పదో తరగతి పరీక్ష ఫలితాలు (ఏప్రిల్ 30) ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు.ఫలితాలను సులువుగా తెలుసుకునేందుకు ప్రభుత్వం పలు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు తమ ఫలితాలను తీవంబశ్రీం.ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ అనే అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. వీటితో పాటు మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009కు 'హాయ్' అని సందేశం పంపడం ద్వారా కూడా ఫలితాలను పొందవచ్చని మంత్రి లోకేశ్ తెలిపారు. అలాగే, లీప్ యాప్ ద్వారా కూడా రిజల్ట్స్ తెలుసుకోవచ్చని ఆయన సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ స్కూల్ లాగిన్ ద్వారా నేరుగా మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించారు.

ఈ ఏడాది మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగిన పదో తరగతి పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6.30 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాల విడుదల నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.

## మోదీ హైదరాబాద్ సభ 'జనాగ్రహ సభ'

**మొదటిపేజీ తరువాయి**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు 'జనాగ్రహ సభ'గా రాష్ట్ర బీజేపీ నేతలు నామకరణం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, విపక్ష బీఆర్ఎస్ వైఫల్యాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను (ఆగ్రహాన్ని) ఓట్లుగా మలుచుకోవాలన్నది బీజేపీ ఉద్దేశ్యం.

ఈ సభను రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా నిర్వహించేందుకు బీజేపీ నేతలు సన్నద్ధమవుతున్నారు. సుమారు 3 లక్షల మందిని సభకు తరలించడం ద్వారా అటు కాంగ్రెస్‌కు, ఇటు బీఆర్ఎస్‌కు తమ బలాన్ని చాటాలని భావిస్తున్నారు. మరోవైపు, కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, నేషనల్ హైవేల విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా 'డబుల్ ఇంజిన్ సర్కార్' ఆవశ్యకతను ప్రధాని నొక్కి చెప్పనున్నారు.

# పనిచేస్తేనే ప్రజలకు చేరువవుతారు

**మొదటిపేజీ తరువాయి**

గొడ్డలి పార్టీకి ఇప్పుడు ఆవ్యాధి సోకింది. క్రెడిట్ చోరీ డిజార్డరుతో గొడ్డలి పార్టీ అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే విశాఖకు గూగుల్‌నే కాదు, దేశానికి స్వాతంత్ర్యం కూడా తామే తెచ్చామని చెబుతారు. ఆపరేషన్ సిందూర్‌కు డ్రోన్లు తామే ఇచ్చామని ఆ పార్టీ చెప్పేలా ఉంది." అని ఎద్దేవా చేశారు. "సొంత బాబాయిని హత్య చేసి నెపం మనపై నెట్టారు. వాళ్ల కార్యకర్తను కారుతో తొక్కించి ఆ పాపాన్ని మనపై మోపారు. నా జీవితంలో రాజకీయ నేతలతో పోరాడాను. తొలిసారిగా నేరస్థులతో పోరాడుతున్నాను. మనది అభివృద్ధి. వాళ్లది అవినీతి. మనది వికాసం. వాళ్లది విధ్వంసం. మనం రిలాక్స్ అయితే అబద్ధాలు ప్రపంచమంతా తిరుగుతాయి. అందుకే ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి." అని చంద్రబాబు వివరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణ. కార్యకర్తల నుంచి అధ్యక్షుడి వరకు క్రమశిక్షణతో పనిచేయడం టీడీపీ మూల సిద్ధాంతం. ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించాలి. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నేతలు ఉండాలి. నేతలు, కార్యకర్తలు తప్పు చేస్తే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. మనం సుపరిపాలనా యజ్ఞం చేస్తున్నాం. ఈ సమయంలో నేతలు సరిగా వ్యవహరించకుంటే బాధ కలుగుతుంది. ఎవరైనా అధికారం ఉందని ఇగోలకు పోతే భవిష్యత్తులో నష్టం జరుగుతుంది. చిన్నపాటి కలహాలు కూడా రాకూడదు. ప్రధాని పాల్గొనే కార్యక్రమంలో సెక్యూరిటీ తనకు అప్పగించిన పని తాను చేస్తుంది. దానికి నేను ఇగోకు వెళితే ఎలా? కీలక పదవుల్లో ఉన్నవారు తప్పు చేస్తే మీడియాలో హెడ్డింగ్‌లు వస్తాయి. పార్టీ క్రమశిక్షణను కూడా కాపాడాలి. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా ఉండొద్దు. మళ్లీ మళ్లీ ఎన్నిక కావాలి. అందరూ మనస్పర్థలు లేకుండా పనిచేయాలి. తాను లేకుండా ఎంపీ రాకూడదని ఎమ్మెల్యేలు అనడం సరికాదు. పార్టీ ఎవరికైతే టికెట్ ఇస్తుందో వారితోనే కార్యకర్తలు ఉంటారనేది ప్రతి నేత గుర్తుపెట్టుకోవాలి"."స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. ఆ ఎన్నికల్లో చేసిన అభివృద్ధి, పడిన కష్టాన్ని ప్రజలకు చెబుదాం. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు వన్‌సైడ్‌గా ఉంటాయి. మరో మూడేళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయని గుర్తు పెట్టుకోండి. 2024లో వచ్చిన ఓట్లకంటే ఈసారి ప్రతి బూత్ పరిధిలో ఎక్కువ ఓట్లు రావాలి. అప్పుడే బాగా పనిచేసినట్టు! పార్టీ ప్రతిష్ఠ పెరిగేలా ప్రతిఒక్కరూ పనిచేయాలి. పార్టీ శాశ్వతంగా ఉండాలి. టీడీపీ బాగుంటే రాష్ట్రం బాగుంటుంది.మళ్లీ వైకుంఠపాళి అయితే రాష్ట్రానికి నష్టం.""నాలుగు దశాబ్దాలుగా పార్టీ కమిటీలను ఏర్పా టు చేస్తున్నాను. కానీ ఈ స్థాయి కసరత్తు ఎప్పుడూ చేయలేదు. ఎన్నో వడపోతలు, వ్యూహాలతో నూతన కమిటీలను ఏర్పాటు చేశాం. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మేలేస్తారు. ఎవ్వరికీ తలవంచరు. తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది. కార్యకర్తే అధినేత అనేది నినాదం కాదు... విధానంగా మార్చుకున్నాం. మండల పార్టీ అధ్యక్షురాలికి, క్లస్టర్ ఇన్‌చార్జికి పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించగలిగిన ఏకైక పార్టీ మనది. ఈ కమిటీల్లోనూ మహిళలకు పెద్ద పీట వేశాం. మహిళా బిల్లుకు పార్లమెంటులో పూర్తిగా మద్దతిచ్చాం. పార్టీలోని చదువుకున్న మహిళలకు మంత్రి పదవులు ఇచ్చి ప్రోత్సహించాం. అదే సమయంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నాం. రామ్మోహన్‌నాయుడు, శబరి, కిలారు రాజేశ్ వంటివారిని జాతీయ ప్రధాన కార్యదర్శులుగా నియమించుకున్నాం.""పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో లోకేశ్ చాలా కీలక పాత్ర పోషించారు. శిక్షణ తరగతులను నిర్వహించడంతోపాటు కార్యకర్తల సంక్షేమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామనే హామీని నెరవేర్చేందుకు లోకేశ్ కృషి చేస్తున్నారు. ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఏపీకి వచ్చాయంటే కారణం లోకేశే. ఆయన సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించాం. వర్కింగ్ ప్రెసిడెంట్ అనేది పదవి కాదు, అదొక అత్యున్నత బాధ్యత. టీడీపీ జాతీయ, రాష్ట్ర కమిటీలో పదవులు పొందిన ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన పదవులను బాధ్యతతో నిర్వహించాలి. 2024కు ముందున్న పరిస్థితులు అందరికీ తెలుసు. కార్యకర్తలు పడ్డ కష్టాలు నాకు గుర్తున్నాయి. పనిచేసిన వారికే పదవులిస్తాం. అన్నీ తెలుసునని తప్పులు చేయవద్దు. నేర్చుకుందాం. రాష్ట్రానికి ఉపయోగపడదాం." అని చంద్రబాబు పిలుపునిచ్చారు. "వెంటిలేటర్ మీదున్న ఆర్థిక వ్యవస్థను కేంద్రం సాయంతో గట్టెక్కిస్తున్నాం. వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం. నిలిచిన కేంద్ర పథకాలను పునరుద్ధరించుకోగలిగాం. అప్పులను రీషెడ్యూల్ చేసుకున్నాం. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాం. సంక్షేమం అందిస్తున్నాం. ప్రజలకు వాట్సాప్ సేవలందిస్తున్నాం. నీటి భద్రత కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసి రైతులకు నీరందిస్తున్నాం. పోలవరం, అమరావతి పనులను పరుగులు పెట్టిస్తున్నాం. కేంద్రం సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మళ్లీ లాభాల బాట పట్టేలా చేయగలిగాం. రాష్ట్రానికి గత పాలనలో పోయిన బ్రాండ్ నమ్మకాన్ని తిరిగి తీసుకురాగలిగాం. విధ్వంసమైన విద్యుత్తు వ్యవస్థను పునరుద్ధరించాం. ప్రజలపై ట్రూ అప్ చార్జీల భారం పడకుండా మనమే భరిస్తున్నాం. పైగా, ట్రూ డౌన్ చార్జీల ద్వారా ప్రజలపై విద్యుత్తు భారం తగ్గిస్తున్నాం. విద్యుత్తు కొనుగోళ్ల ధరలు తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. గతేడాది 30 పైసలు తగ్గించాం. మరో 30పైసలు తగ్గించేలా ప్రణాళికలు రూపొందించాం. గూగుల్ క్లౌడ్ డేటా సెంటర్ సహా వివిధ ఐటీ సంస్థలను తీసుకువచ్చి విశాఖను టెక్ నగరంగా మారుస్తున్నాం. రాష్ట్రంలో రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. నిధుల లభ్యత తక్కువగా ఉన్నా సమర్థ పాలనతో ఇన్ని పనులు చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో జీతాలకు 45 శాతం ఖర్చు పెడుతుంటే మనం 99 శాతం జీతాలకే ఖర్చు చేస్తున్న పరిస్థితి. అభివృద్ధి, సంక్షేమం ఆగకూడదని ఇన్ని కార్యక్రమాలు నిరంతరాయంగా చేపడుతున్నాం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎంతో కష్టపడి పనిచేస్తున్నాం. వీటన్నింటినీ ప్రజలకు వివరించాలి. ఠంచనుగా ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నాం. దేశంలోనే బెస్ట్ పాలసీలను రాష్ట్రంలో అమలు చేస్తున్నాం.

# బెంగాల్ బిజెపిదే ...?

**మొదటిపేజీ తరువాయి**

**తమిళనాడులో మరోసారి డీఎంకే..**

ఏప్రిల్ 23న తమిళనాడులో హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో అధికార డీఎంకే పార్టీ మరోసారి సత్తా చాటబోతోందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అంచనాలు వెలువడుతున్నాయి. ముక్కోణపు పోరులో డీఎంకే పార్టీ విజయ దుందుభి మోగించనుందని అంచనా వేశాయి. భాజపాతో కలిసి బరిలో దిగిన అన్నాడీఎంకేకు మరోసారి నిరాశ తప్పదని సర్వేలు చెబుతున్నాయి. సినిమాల నుండి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్‌పార్టీ టీవీకే మూడో స్థాయికే పరిమితమవుతుందని మెజారిటీ సర్వేలు అంచనా వేశాయి. 234 స్థానాలకు గానూ తమిళనాడులో పోలింగ్ జరిగింది. అధికారం చేపట్టాలంటే 118 స్థానాలు అవసరం. మెజారిటీ సర్వేలు డీఎంకే అధికారంలోకి రావచ్చని అంచనా వేశాయి. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం డీఎంకే 125 145 స్థానాలను పొందుతుందని అంచనా. అన్నాడీఎంకే 6580 స్థానాలకు, టీవీకే 1824, ఇతరులు 06 స్థానాలకు పరిమితమవుతారని అంచనా వేసింది. మ్యాట్రిజ్ సర్వే ప్రకారం డీఎంకే 122132 స్థానాలు

అన్నాడీఎంకే 87100, టీవీకే 10 12, ఇతరులు 06 స్థానాలను సాధిస్తాయని అంచనా. పీమార్క్ సర్వే ప్రకారం డీఎంకే 125145, అన్నాడీఎంకే 65 85, టీవీకే 16 26, ఇతరులు 16 స్థానాలను సాధిస్తాయని అంచనా వేసింది. పీపుల్స్ ఇన్‌సైట్ సర్వే ప్రకారం డీఎంకే 120140, అన్నాడీఎంకే 6070, టీవీకే 3040, ఇతరులు 04 స్థానాల కు పరిమితవుతాయని అంచనా. ప్రజాపోల్ సర్వే డీఎంకే 148168, అన్నాడీఎంకే 61 81, టీవీకే 19 స్థానాలను పొందుతాయని అంచనా. కామ క్య అనలటిక్స్ సర్వే ప్రకారం డీఎంకే 7895, అన్నాడీఎంకే 6884, టీవీకే 6781 స్థా నాలను పొందుతాయని అంనా. జేవీసీ సర్వే ప్ర కారం డీ ఎంకే 7595, అన్నాడీఎంకే 128147, టీవీకే 815 స్థానాలను పొందుతాయని అంచనా. అయి తే ఎన్డీటీవీయాక్సిస్ మై ఇండియా కలిసి నిర్వహించిన సర్వే మాత్రం విజయ్ నేతృత్వంలోని టీవీకేకు ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. జేవీసీ అనే సర్వే సంస్థ అన్నాడీఎంకే కూటమికి అధికారం రావచ్చని అంచనా వేసింది.

**పుదుచ్చేరిలో..**

కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అధికార ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్ భాజాపా కూటమి మరోసారి అధికారంలోకి రావచ్చని పలు సర్వేలు చెబుతున్నాయి. 30 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. మె జారిటీ సర్వేలు ఎన్ఆర్ కాంగ్రెస్ కూటమి వైపు మొ గ్గుచూపాయి. కాంగ్రెస్, డీఎంకే కూ టమి రెండో స్థానానికి పరిమితం కానున్నాయి. ప్రజాపోల్‌సర్వే ప్రకారం ఎన్ఆర్‌సీ 1925 స్థానాలు, కాంగ్రెస్ 6 10 స్థానాలు గెలుచుకోనున్నాయని అంచనా. కా మక్య అనలటిక్స్ సర్వే ప్రకారం ఎన్ఆర్‌సీ 1724, కాంగ్రెస్47, టీవీకే 12, ఇతరులు 01కు పరిమితమవుతాయని అంచనా. యాక్సిస్ మై ఇం డియా సర్వే ప్రకారం ఎన్ఆర్‌సీ 1620 స్థానా లు, కాంగ్రెస్ 68, టీవీకే 24, ఇతరులు 13 స్థానాలను పొందుతాయని అంచనా. పీపుల్సుల్స్ ప్రకా రం ఎన్ఆర్‌సీ 1619 స్థానాలు, కాం గ్రెస్ 1012, ఇతరులు 12 స్థానాలు గెలుచుకోనున్నాయని అంచనా.

**కేరళలో ఎల్‌డీఎఫ్‌కు షాక్..**

కేరళలో సీపీఎం నేతృత్వంలోని అధికార ఎల్‌డీఎఫ్‌కు ఈసారి గట్టి షాక్ తగలనుంది. విజయన్ నేతృత్వంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కూటమికి ఈసారి ఎన్నికల్లో ఎదురుగాలి తప్పదని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అంచనా వేశాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు ఈసారి ఓటర్లు పట్టం కట్టనున్నట్లు అభిప్రాయపడ్డాయి. భాజపా ఈసారి ఎన్నికల్లో ఖాతా తెరిచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. కేరళలో 140 స్థానాలకు గాను ఏప్రిల్ 9న పోలింగ్ జరిగింది. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్యే ప్రధాన పోరు సాగింది. సాధారణంగా కేరళలో ఐదేళ్లకోసారి అధికార మార్పిడి జరుగుతూ వస్తోంది. కానీ, 2021 ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ రెండోసారి అధికారంలోకి వచ్చింది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్ సత్తా చాటింది. అవే ఫలితాలు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రతిఫలించనున్నాయని సర్వే సంస్థలు పేర్కొంటున్నాయి. యాక్సిస్ మై ఇండియా సర్వే ప్రకారం యూడీఎఫ్ 7890, ఎల్‌డీఎఫ్ 4962, భాజపా03 స్థానాలను గెలుచుకుంటాయని అంచనా. పీపుల్సుల్స్ సర్వే ప్రకారం యూడీఎఫ్ 7585, ఎల్‌డీఎఫ్ 5565, భాజపా 03 స్థానాలను గెలుచుకుంటాయని అంచనా. ఓట్‌వైబ్ సర్వే ప్రకారం యూడీఎఫ్ 7080, ఎల్‌డీఎఫ్ 5868, భాజపా 04 స్థానాలను గెలుచుకుంటాయని అంచనా. పీపుల్స్ ఇన్‌సైట్ సర్వే ప్రకారం యూడీఎఫ్ 6676, ఎల్‌డీఎఫ్ 5868, భాజపా 1014, ఇతరులు 01 స్థానాలను గెలుచుకుంటాయని అంచనా. అస్సాంలో మరోసారి బిజెపి అస్సాంలో మరోసారి భాజపానే అధికారంలోకి వస్తుందని ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేశాయి. యాక్సిస్‌మై ఇండియా సర్వే ప్రకారం భాజ పా కూటమి 88100, కాంగ్రెస్ కూటమి 2436 స్థానాలు గెలుస్తాయని అంచనా. మ్యాట్రిజ్ సర్వే ప్రకారం భాజపా కూటమి 8595, కాంగ్రెస్ కూటమి 2532 స్థానాలు గెలుస్తాయని అంచనా. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం భాజపా కూటమి 6872, కాంగ్రెస్ కూటమి 2226 స్థానాలు గెలుస్తాయని అంచనా. చాణక్య స్ట్రాటజీస్ ప్రకారం భాజపా కూటమి 8898, కాంగ్రెస్ కూటమి 2232 స్థానాలు గెలుస్తాయని అంచనా. పీమార్క్ సర్వే ప్రకారం భాజపా కూటమి 8294, కాంగ్రెస్ కూటమి 3040 స్థానాలు గెలుస్తాయని అంచనా. ఓట్‌వైబ్ సర్వే ప్రకారం భాజపా కూటమి 90100, కాంగ్రెస్ కూటమి 2333 స్థానాలు గెలుస్తాయని అంచనా

# 150 మీటర్ల ఎత్తులో తుమ్మిడి హట్టి

**మొదటిపేజీ తరువాయి**

బుధవారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి నీటి పారుదల శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గతంలో జరిగిన చర్చల ప్రకారం 148 మీటర్ల ఎత్తు నిర్మించేందుకు మహారాష్ట్ర అంగీకరించిందనీ, 152 మీటర్ల ఎత్తు నిర్మిస్తే మహారాష్ట్ర పరిధిలో ముంపు ప్రభావం ఉంటుందనీ, మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తు నిర్మిస్తే తక్కువ ఖర్చుతో నీటిని తీసుకునే వీలుందని ఈ సందర్భంగా ఇంజినీరింగ్ నిపుణులు సీఎంకు తెలిపారు. బ్యారేజ్ నిర్మాణంతో ఆదిలాబాద్‌తో పాటు తెలంగాణలోని మెట్ట ప్రాంతాల రైతులకు సాగు, తాగు నీరందుతుందన్నారు. అలాగే తక్కువ ఖర్చుతో గ్రావిటీపై శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని తరలించే వీలుంటుందని సీఎం చెప్పారు. ప్రాజెక్ట్ ప్రాధాన్యత దృష్ట్యా మహారాష్ట్రతో వెంటనే సంప్రదింపులు జరపాలని ఆదేశించారు.

150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదనీ, ఎక్కడైనా ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం అన్నారు. మహారాష్ట్రలో బీజేపీ అధికారంలో ఉన్నందున ఆ ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వెంటనే లేఖ రాయాలని సూచించారు. గురువారం కేంద్ర మంత్రి సమయం తీసుకుని నేరుగా కలిసి చర్చించే బాధ్యతను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి అప్పగించారు, తుమ్మిడిహెట్టి బ్యారేజ్ అవసరం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కిషన్‌రెడ్డికి తెలంగాణ రైతుల పక్షాన విజ్ఞప్తి చేయాలన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా చేపడుతున్న జియో టెస్టింగ్ పనులను వర్షాకాలంలోపు వేగంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం ఆదేశించారు.

**నిర్మాణంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

తుమ్మిడిహట్టి బ్యారేజ్ ఎంత ఎత్తున నిర్మించాలి.. ఎంత ఎత్తు నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకునే వీలుంటుందని ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ మీద ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేసిందనీ, కొన్ని చోట్ల కాల్వల నిర్మాణం కూడా జరిగిందని అన్నారు. 71.5 కిలోమీటర్ల కెనాల్ పనులు జరిగాయని అధికారులు తెలిపారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే కనీసం 100 టీఎంసీల నీటిని వినియోగించుకునే వీలుంటుందనీ, తెలంగాణ ప్రయోజనాలు నెరవేరుతాయని తెలిపారు. ఇప్పటికే చేపట్టిన నిర్మాణాలన్నింటినీ సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, ఈఎన్సీ శ్రీధర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి ద్వారా రైతుల ఆదాయం పెంపు

**తక్కువ నీరు, తక్కువ ఎరువులతో అధిక లాభాల దిశగా అడుగులు**

**హార్టికల్చర్ వైపు మళ్లితేనే రైతులకు స్థిరమైన ఆదాయం**

**బీడు భూముల వినియోగంతో కొత్త అవకాశాలు**

**సేంద్రీయ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం కాపాడాలి**

**వ్యవసాయంలో సాంకేతికతతో నూతన మార్పులు**

**ధాన్యం నాణ్యత పెంచితేనే రైతులకు గిట్టుబాటు ధర**

**మిల్లెట్స్, పప్పుధాన్యాలతో ఆదాయం పెంపు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**









**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో వ్యవసాయ రంగాన్ని లాభదాయకంగా, స్థిరంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జోనల్ రీసెర్చ్ అండ్ ఎక్స్‌టెన్షన్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సమావేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ వ్యవసాయ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, విస్తరణ డైరెక్టర్ జి. శివ నారాయణ, ఆర్ఏఆర్ఎస్ రీసెర్చ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. జాన్సన్, అనంతపురం, కర్నూలు, సత్యసాయి, నంద్యాల జిల్లాల వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 3.35 లక్షల మంది రైతులు తమ జీవనోపాధిగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా, స్థిరంగా తీర్చిదిద్దేందుకు ఆధునిక సాగు విధానాలు, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఇచ్చే పంటలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలపై దృష్టి సారిస్తూ సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణలు అందించి, మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూమి సంరక్షణ, తక్కువ కాలంలో అధిక దిగుబడి సాధించే పంటల ఎంపిక, తక్కువ నీరు మరియు ఎరువులతో అధిక లాభాలు అందించే విధానాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి, మొక్కజొన్న, మిర్చి వంటి పంటలు అధికంగా సాగు చేస్తున్నట్లు వివరించారు. రైతుల ఆదాయం పెంపుతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఆదాయంలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు సుమారు 42 శాతం వాటా కలిగి ఉన్నాయని, ముఖ్యంగా హార్టికల్చర్ రంగం రైతులకు అధిక ఆదాయం అందిస్తున్నదని తెలిపారు. వ్యవసాయంలో పంట మార్పిడి అత్యవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 82 శాతం నల్లరేగడి భూములు ఉండటంతో వరి సాగుపై ఆధారపడటం తగ్గించి, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. బహుళ పంటల సాగు, మిశ్రమ పద్ధతులు ప్రోత్సహించడం ద్వారా ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న 2.5 నుంచి 3 లక్షల ఎకరాల బీడు భూములను వినియోగంలోకి తీసుకువచ్చి పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రైతుల ఆదాయంలో మండలాల వారీగా వ్యత్యాసాలు ఉన్నాయని, మహానంది, డోన్, పాణ్యం మండలాలు అగ్రస్థానంలో ఉండగా, నందికొట్కూరు, గోస్పాడు మండలాల్లో తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ అసమానతలను తగ్గించేందుకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగం పెంచడం అత్యంత కీలకమన్నారు. శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన సాంకేతికత రైతులకు నేరుగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రదర్శన ప్లాట్లు పెంచడం ద్వారా రైతుల్లో అవగాహన మరియు నమ్మకం పెంపొందించవచ్చని తెలిపారు. ఎరువుల అధిక వినియోగంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా డీఏపీ ఎరువుల వినియోగంలో ముందంజలో ఉండటం వల్ల భూసారం తగ్గిపోతుందని, రసాయనాల ప్రభావం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. సేంద్రీయ వ్యవసాయం, సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ధాన్యం విక్రయంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం అత్యవసరమని కలెక్టర్ తెలిపారు. తేమ శాతం 17 శాతం కంటే తక్కువగా ఉంచి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. సరైన పద్ధతిలో ఆరబెట్టకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు సాంకేతికత వినియోగంపై దృష్టి సారించాలని సూచిస్తూ, వరదలను తట్టుకునే వంగడాలు, తక్కువ ఎత్తు మొక్కజొన్న రకాలు సాగు చేయాలని సూచించారు. మిల్లెట్స్ వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రకృతి వ్యవసాయంలో సాంకేతికత వినియోగం పెంపు ద్వారా వినియోగదారుల్లో విశ్వాసం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పశుసంవర్ధక రంగం ద్వారా జిల్లాలో రోజుకు 11 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతోందని, సరైన మేత అందిస్తే దీనిని 22 లక్షల లీటర్లకు పెంచే అవకాశముందని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య మరియు పశుసంవర్ధక శాఖలు కలసి పనిచేయాలని సూచించారు. భూగర్భ జలాల పెంపు, సాగు నీటి సమర్థ వినియోగంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కూరగాయల ధరల అస్థిరత రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నదని పేర్కొన్న కలెక్టర్, మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హార్టికల్చర్ పంటలు, కొత్త పంటల సాగు, ఆయిల్ పామ్ వంటి దీర్ఘకాలిక పంటల విస్తరణ ద్వారా రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని, నంద్యాల జిల్లాను వ్యవసాయంలో రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. అంతకుముందు వ్యవసాయ విశ్వవిద్యాలయ వ్యవసాయ డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు, విస్తరణ డైరెక్టర్ జి. శివనారాయణ, ఆర్ఏఆర్ఎస్ రీసెర్చ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. జాన్సన్‌లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు అనుసరించాల్సిన మెలకువలపై రైతులకు వివరించారు.

## వేణుగోపాల్ కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు



**పాములపాడు ఏప్రిల్ 29 రిపబ్లిక్ న్యూస్:**-పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో మజారా గ్రామమైన సుంకులమ్మ కొట్టాలలో యువ కార్యకర్త వేణుగోపాల్(34) మృతి చెందిన విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు & వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని, పిల్లలను బాగా చదివించాలని, దానికి నా సహకారం తప్పకుండా ఉంటుందని, మీకు ఏ సమస్య ఉన్నా నాకు తెలియజేయండి, తప్పకుండా నేను అండగా ఉంటానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన కుటుంబానికి అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, చెంచాని వేమారెడ్డి, రమేష్ రెడ్డి, బొమ్మ రాజేష్, పెద్ద రాజయ్య, వేమా రెడ్డి, సుబ్బారావు, మొగిలి శ్రీను, పెద్దన్న, లక్ష్మీ రెడ్డి, చిన్న సుబ్బయ్య, రామయ్య, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేని అధికారులు..!

**6 నెలలుగా వేతనాలు బకాయి జనగణన సర్వే పేరుతో ఆర్పీలపై ఒత్తిడి**

**మెప్మా అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఐటీయూ**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)**
జనగణన సర్వే నిర్వహణలో భాగంగా న్యూ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో అధికారుల నిర్లక్ష్యం బహిర్గతమైంది. సమావేశానికి హాజరైన ఆర్పీలకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా కల్పించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది.జనగణన సర్వేను తమ స్థానిక ప్రాంతాల్లో కాకుండా ఇతర ప్రాంతాల్లో చేయాలని ఆదేశించడం పట్ల ఆర్పీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆరు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న ఆర్పీలు, కొంతైనా ఆదాయం వస్తుందనే ఆశతో సర్వేకు అంగీకరించినప్పటికీ, మెప్మా అధికారులు వివిధ యాప్‌ల ద్వారా వారిని మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.సమావేశాలు ప్రతిరోజూ నిర్వహిస్తూ ప్రాథమిక సదుపాయాలు కూడా కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏపీ మెప్మా ఆర్పీ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) విమర్శించింది.ఒకవైపు వేతనాలు రాక ఆర్థిక సమస్యలు, కుటుంబ బాధ్యతలతో సతమతమవుతున్న ఆర్పీలు, వేసవి కాలంలో పిల్లలను స్వగ్రామాలకు పంపించలేని పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ఎక్కువ పారితోషికం చెల్లించాల్సి వస్తుందని భావించి, తక్కువ వేతనంతో ఆర్పీలను వినియోగించుకోవడం సరికాదని సంఘం అభిప్రాయపడింది.బకాయి వేతనాలను వెంటనే చెల్లించేందుకు మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మెప్మా అధికారులు యాప్‌ల పేరుతో వేధింపులకు పాల్పడకుండా, పొదుపు సంఘాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.
జనగణన సర్వేను బలవంతంగా కాకుండా స్వచ్ఛందంగా చేసేవారితోనే నిర్వహించాలని, చేయని ఆర్పీల లాగిన్‌లు నిలిపివేస్తామని బెదిరించడం మానుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో ఆర్పీలను సమీకరించి ఆందోళన చేపడతామని సీఐటీయూ జిల్లా కమిటీ స్పష్టం చేసింది.


## బడులు తెరిచేనాటికి విద్యార్థి మిత్ర కిట్లు సిద్ధం

**మండలానికో స్టాక్ పాయింట్ 2.64 లక్షల విద్యార్థులకు లబ్ధి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోంది. నూతన విద్యా సంవత్సరం 202627 ప్రారంభానికి ముందే "సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు" పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించారు.
జిల్లాలో మొత్తం 2,64,885 మంది విద్యార్థులను అర్హులుగా గుర్తించారు. ప్రతి మండలానికి ప్రత్యేకంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి, కిట్ల నిల్వకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. వేసవి సెలవుల్లోనే కిట్లను ఆయా కేంద్రాలకు చేరవేసి, పాఠశాలలు తెరిచిన రోజే ప్రతి విద్యార్థికి అందేలా ప్రణాళిక సిద్ధం చేశారు.
గత విద్యా సంవత్సరంలో మిగిలిన కిట్లను కూడా ఈ ఏడాది వినియోగించుకోవాలని అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డా. ఎన్.బి. లోకరాజు తెలిపారు.

**కిట్‌లో 9 ముఖ్య వస్తువులు**

ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థి మిత్ర కిట్‌లో మొత్తం తొమ్మిది అంశాలను చేర్చారు. ఇందులో




**1. Items supplied under SRKVM-II**

| S.No. | Component | Beneficiaries |
|---|---|---|
| 1 | Three pairs of Uniform cloth | I to X Class |
| 2 | A pair of shoes with two pairs of socks | I to X Class |
| 3 | Belt | I to X class (Boys)<br>I to V Class (Girls) |
| 4 | School Bag | I to X Class |
| 5 | Text Books | I to X Class |
| 6 | Work Books | I to V Class |
| 7 | Set of Note Books | VI to X Class |
| 8 | Pictorial Dictionary | I class |
| 9 | Oxford Dictionary (Telugu/Tamil/Urdu /Odia/Kannada) | VI Class |

మూడు జతల దుస్తులు, రెండు జతల సాక్సులు, బూట్లు, బెల్ట్, స్కూల్ బ్యాగ్, టెక్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, పిక్టోరియల్ డిక్షనరీ, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ వంటి వస్తువులు ఉంటాయి.
ఇప్పటికే విద్యార్థుల పాదాల కొలతలు సేకరించి పాఠశాలల వారీగా పంపిణీకి సిద్ధం చేశారు. స్టాక్ పాయింట్లను పరిశీలించి లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి డా. వై. ధనరాజు సూచించారు.
మండలాల వారీగా లబ్ధిదారులు ఆదోని (29,732), ఎమ్మిగనూర్ (22,581), కర్నూలు అర్బన్ (18,695), కోసిగి (16,425), కౌతాలం (14,017) మండలాల్లో ఎక్కువ మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ఇతర మండలాల్లో కూడా వేల సంఖ్యలో విద్యార్థులు ఈ కిట్లను అందుకోనున్నారు.
విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా చేపడుతున్న ఈ చర్యలతో పాఠశాలలు ప్రారంభమైన రోజే ప్రతి విద్యార్థికి అవసరమైన సామగ్రి అందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది.

# టూర్ ప్యాకేజీల పేరుతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయి

**వేసవి సెలవుల్లో ఆకర్షణీయ ఆఫర్లతో ప్రజలను టార్గెట్ చేస్తున్న మోసగాళ్లు - ముందస్తు చెల్లింపులపై జాగ్రత్తలు అవసరం**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)**
వేసవి సెలవుల నేపథ్యంలో ట్రావెల్స్ ఏజెన్సీల పేర్లతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. తక్కువ ధరలతో దేశీయ, విదేశీ టూర్ ప్యాకేజీలు అందిస్తామని చెప్పి కొందరు సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన హెచ్చరించారు.
సోషల్ మీడియా, వాట్సాప్ వంటి వేదికల ద్వారా ఆకర్షణీయ ప్రకటనలు ప్రచారం చేస్తూ, ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు తక్కువ ఖర్చుతో టూర్లు ఏర్పాటు చేస్తామని నమ్మిస్తున్నారు. అడ్వాన్స్ పేరుతో డబ్బులు వసూలు చేసిన తర్వాత మోసగాళ్లు ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించకుండా పరారవుతున్నారని ఎస్పీ వెల్లడించారు. నకిలీ వెబ్‌సైట్లు, ఫేక్ రివ్యూల ద్వారా కూడా ప్రజలను మభ్యపెడుతున్నట్లు తెలిపారు.



ప్రజలు ఏ ట్రావెల్స్ ఏజెన్సీ అయినా ముందుగా ధృవీకరించుకోవాలని, అధికారిక వెబ్‌సైట్, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించాలని సూచించారు. అనుమానాస్పదంగా తక్కువ ధరల ప్యాకేజీలను నమ్మవద్దని, ముందస్తు చెల్లింపులు చేసే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. రశీదు లేకుండా డబ్బులు చెల్లించవద్దని హెచ్చరించారు.
సైబర్ మోసాలకు గురైన వెంటనే స్పందించడం అత్యంత ముఖ్యమని, బాధితులు వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని సూచించారు. అలాగే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ (www.cybercrime.gov.in) ఫిర్యాదు నమోదు చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 112 లేదా 100 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.
ప్రజల అప్రమత్తతే మోసాల నివారణకు ప్రధాన ఆయుధమని ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్పష్టం చేశారు.

# వైభవంగా శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం

## ఆలయ వ్రత మండపం ప్రారంభించిన మంత్రి -భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగిన మంత్రి





**శ్రీ సత్య సాయి ప్రతినిధి, ఏప్రిల్ 29,(రిపబ్లిక్ న్యూస్ ):**
ధర్మవరం పట్టణంలో ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మరథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రూ. 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వ్రత మండపాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవంలో పాల్గొని, సంప్రదాయబద్ధంగా మడుగు తేరును లాగి స్వామివారి రథాన్ని ముందుకు నడిపించారు. మంత్రి సత్య కుమార్ కేరళ డ్రమ్స్ వాయిద్య కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**ప్రజలపై స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలి**

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్



మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మరథోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి చెరువులు నిండి రైతులకు సాగునీరు సమృద్ధిగా అందాలని, పంటలు బాగా పండాలని కోరుకున్నారు. అలాగే ధర్మవరం ప్రాంతంలో అధిక సంఖ్యలో ఉన్న చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాలని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడాలని ప్రార్థించారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, వారి కుటుంబాలతో పాటు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కోసం స్వామివారిని మంత్రి ప్రార్థించారు. నియోజకవర్గ ప్రజలపై స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ రథోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో సేవలు అందించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ ఉత్సవం ధర్మవరం ప్రాంత ఆధ్యాత్మికత, సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రసాద పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వయంగా భక్తులకు ప్రసాదం అందించడం ప్రత్యేక ఆకర్షణగా





నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తికి “ఆరా” అండ

## మానవత్వం చాటిన విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్

**రిపబ్లిక్ క్రైమ్,**
**ఏప్రిల్ 29,కళ్యాణదుర్గం/ అనంతపురం**




తీవ్రంగా గాయపడిన వ్యక్తికి ఆరా చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. గత వారం క్రితం రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన కళ్యాణదుర్గం మండలంలో చోటుచేసుకుంది. ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొనడంతో బాధితుడి కుడిచేయి తీవ్రంగా దెబ్బతింది. వివరాల్లోకి వెళ్తే... ఈ నెల 20న జీడిపల్లి గ్రామానికి వెళ్తున్న హరిజన సురేష్‌పై ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఢీకొట్టింది. ప్రమాదంలో ఆయన కుడిచేయి తీవ్రంగా నుజ్జునుజ్జయ్యింది. స్థానికులు వెంటనే స్పందించి కర్నూల్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు శస్త్రచికిత్సకు సుమారు రూ.4 లక్షలు అవసరమని చెప్పడంతో బాధితుడు ఆందోళనకు గురయ్యాడు. ఆర్థికంగా లేకపోవడంతో సహాయం కోసం ఆరా చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించాడు.
ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి రూ.20,000 ఆర్థిక సాయం అందించారు. అలాగే విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్ సహకారంతో ఆసుపత్రి బిల్లులో రూ.12,000 తగ్గింపును కల్పించారు. దీంతో మొత్తం రూ.32,000 మేర సహాయం అందినట్లు ట్రస్ట్ వర్గాలు తెలిపాయి.సమాజంలోని అట్టడుగు వర్గాలకు విద్య, వైద్య సహాయం అందించడమే తమ లక్ష్యమని ట్రస్ట్ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన కార్యకర్త

## పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 29, కళ్యాణదుర్గం/అనంతపురం**



బ్రహ్మసముద్రం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ వైఎస్సార్‌సీపీ కార్యకర్తను గాయాలపాలు చేసింది. వెస్ట్ కోడిపల్లి గ్రామానికి చెందిన ఈరన్న ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ప్రమాదం తీవ్రతతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు.ప్రమాద సమాచారం తెలుసుకున్న అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య వెంటనే స్పందించారు. మంగళవారం స్వయంగా వెస్ట్ కోడిపల్లి గ్రామానికి వెళ్లి ఈరన్న నివాసాన్ని సందర్శించారు. గాయాలపాలైన ఈరన్నను చూసి ఆయన ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. వైద్యులు సూచించిన చికిత్స సక్రమంగా కొనసాగుతున్నదా, మరిన్ని సదుపాయాలు అవసరమా అని కుటుంబ సభ్యులను విచారించారు.

**పార్టీ కార్యకర్తలే వైఎస్సార్‌సీపీకి వెన్నెముక**

ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలే వైఎస్సార్‌సీపీకి వెన్నెముక అని పేర్కొన్నారు. కష్టకాలంలో కార్యకర్తలను ఆదుకోవడం పార్టీ బాధ్యతగా భావిస్తామని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకర్తలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈరన్న త్వరగా కోలుకుని మళ్లీ సాధారణ జీవితానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైతే మరింత మెరుగైన వైద్యం కోసం సహాయం అందిస్తామని తెలిపారు. ప్రమాద ఘటనపై గ్రామంలో చర్చనీయాంశమైంది. రహదారుల పరిస్థితి, వేగంగా నడిచే వాహనాలు వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.1.6 కోట్లతో ఏరియా ఆసుపత్రి వైద్య సేవలు

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం -వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్

**శ్రీ సత్యసాయి వైద్యం, ఏప్రిల్ 29,(రిపబ్లిక్ న్యూస్ ):**
ధర్మవరం నియోజకవర్గంలో వైద్య రంగం అభివృద్ధికి కీలక అడుగు పడింది. పోతుకుంట ఏరియా ఆసుపత్రికి రూ.68 లక్షల విలువైన ఆధునిక వైద్య పరికరాలు అందించడంతో పాటు, పట్టణ ఏరియా ఆసుపత్రికి రూ.98.71 లక్షల హైటెక్ సదుపాయాలు కల్పించారు. దీంతో మొత్తం రూ.1.6 కోట్లకు పైగా పరికరాలతో ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపడనున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) తమ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ పరికరాలను అందించగా, మంత్రి సత్యకుమార్ యాదవ్ వాటిని ప్రారంభించారు.

**లాప్రోస్కోపీ వంటి అత్యాధునిక సదుపాయాలు ఏర్పాటు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.అత్యవసర వైద్యం, ఐసీయూ సేవలు, ప్రసూతి చికిత్సలలో ఆసుపత్రి సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. సిటిసి మిషన్, ఐసీయూ బెడ్స్, ఈసీజీ యంత్రాలు, మల్టీపారా మానిటర్లు, ఓటీ లైట్లు,



ఫీటల్ డాప్లర్లు వంటి పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. అదనంగా ఫుల్లీ ఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ అనలైజర్, కలర్ డాప్లర్ యూఎస్‌జీ స్కానర్, లాప్రోస్కోపీ సెట్ వంటి అత్యాధునిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు.

**ఎంసిహెచ్ విభాగాన్ని 100 పడకల ఆసుపత్రిగా విస్తరణ**

గర్భిణీ స్త్రీల కోసం రూ.2 కోట్లతో టిఫా స్కానర్, 4డీ అల్ట్రాసౌండ్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీంతో ఇక అనంతపురం వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన సేవలు లభిస్తాయని చెప్పారు.ఇక కిడ్నీ బాధితుల కోసం 10 పడకల




డయాలసిస్ కేంద్రం, ఎంసిహెచ్ విభాగాన్ని 100 పడకల ఆసుపత్రిగా విస్తరణ, త్వరలో బ్లడ్ సెంటర్ ప్రారంభం వంటి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల నమ్మకం పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. ఓపీ సేవలు 67 వేల నుంచి 22 వేలకుపైగా, ఐపీ సేవలు 350 నుంచి 1,200కుపైగా పెరిగినట్లు మంత్రి పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం” అని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఐఓసీఎల్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అభయ ఆంజనేయ స్వామి ఆలయం ప్రారంభం



**అనంతపురం / రాయదుర్గం, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోనిబొమ్మనహాళ్ మండలం కళ్ళు దేవర హళ్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయ ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామం మొత్తం భక్తి పరవశంలో మునిగిపోయేలా నిర్వహించిన ఈ మహోత్సవం స్థానికులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.



**భూదేవి, శ్రీదేవి సమేత విగ్రహాలకు ఘనంగా ప్రతిష్టాపన**

ఈ సందర్భంగా తిరుపతి తిరుమల దేవస్థానం నుంచి తీసుకువచ్చిన శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి భూదేవి, శ్రీదేవి సమేత జయవిజయుల విగ్రహాలకు ఘనంగా ప్రతిష్టాపన నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమానికి ముందు గ్రామ వీధుల్లో విగ్రహాల మహా ఊరేగింపును ఘనంగా నిర్వహించగా, భక్తులు హారతులు పట్టి, భజనలు చేస్తూ స్వామివారిని ఘనంగా స్వాగతించారు. మంగళవాద్యాల నడుమ సాగిన ఈ ఊరేగింపు గ్రామానికి పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది.అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి, కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ప్రతి ఒక్కరూ స్వామివారి దర్శనం కోసం తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో పండితులు చంద్రశేఖర్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. జెడ్పిటిసి రమేష్ బాబు, అనిల్ కుమార్ తదితర ప్రముఖులు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డికి కొవ్వొత్తులతో ఘన నివాళులు

## హత్య నిందితులకు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్

## జర్నలిస్ట్ రక్షణ చట్టం అమలు చేయాలన్న యుజెఎఫ్, డివైఎఫ్ఐ

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)**
చిత్తూరు జిల్లా వి.కోటకు చెందిన ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యపై నిరసన వ్యక్తం చేస్తూ, బుధవారం కర్నూలులో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్), డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి కార్యక్రమం నిర్వహించారు. యుజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా యుజెఎఫ్ గౌరవాధ్యక్షుడు పి. యూసుఫ్ ఖాన్, జిల్లా అధ్యక్షుడు గిలిగిత్త విజయ్ కుమార్, కార్యదర్శి యు. రాజశేఖర్, సభ్యులు వి. విజయ్ కుమార్, నగర అధ్యక్షుడు పి. నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు గిలిగిత్త విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్ట్‌లపై దాడులు, అక్రమ కేసులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వార్తలు రాసినందుకు జర్నలిస్ట్‌లను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛను హరించేలా జరుగుతున్న ఇలాంటి ఘటనలు తీవ్రంగా ఖండనీయమని అన్నారు.ఆంధ్రజ్యోతి




విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యకు కారకులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్‌ల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలని, ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.హతుడు జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
ప్రభుత్వం స్పందించకపోతే యుజెఎఫ్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యుజెఎఫ్ జిల్లా నాయకులు దండు విద్యాసాగర్, కిషోర్ కుమార్ రెడ్డి, మల్లికార్జున, మధు, వజ్రరాజు, లక్ష్మీనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు కరీం తదితరులు, జర్నలిస్ట్‌లు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888
గురువారం 30 ఏప్రిల్ 2026

# 10 ఫలితాల్లో అభిజ్ఞ హైస్కూల్ ప్రభంజనం

**జిల్లాస్థాయి ర్యాంకులతో విద్యార్థుల సత్తా**

**మరోసారి ఘనత సాధించిన అభిజ్ఞ హైస్కూల్ - హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్, సిబ్బంది**





**హత్నూర :29 ఏప్రిల్ 26( రిపబ్లిక్ న్యూస్)** బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో దౌల్తాబాద్ లో ఉన్న అభిజ్ఞ హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి ప్రభంజనం సృష్టించారు జిల్లా లెవెల్ మార్కులు సాధించి అభిజ్ఞా స్కూల్ కీర్తిని దశదిశల చాటారు.

**హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్**

జిల్లాలోనే అత్యుత్తమమైన ఫలితాలు సాధించినందుకు అభిజ్ఞ హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్ మేడంగారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా మేడం మాట్లాడుతూ విద్యార్థుల కఠోర శ్రమ అధ్యాపక బృందం యొక్క అంకిత భావం తల్లితండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు బావి భవిష్యత్తులోనూ విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు ఈ విజయోత్సవంలో అధ్యాపక బృందం మరియు యాజమాన్యం పాల్గొని విద్యార్థులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్య దారుణం

**నిందితులను కఠినంగా శిక్షించాలి -రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పత్రిక విలేఖరుల కు ప్రత్యేక చట్టం తిసుకురావాలి**





**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 29,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం రోజు స్థానిక ఓర్వకల్లు మండల కేంద్రంలో తాహశీల్దార్ ఆఫీస్ ఎదుట నిరసన తెలియజేసి అనంతరం జిల్లా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ సందీప్ కుమార్ (ఆర్డీవో) కి అలాగే ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ లో ఎస్సై సునీల్ కుమార్ కి పత్రిక విలేకరుల సమక్షంలో ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యకు గురి కావడంపై విద్యార్థి , యువజన సంఘాల నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి శ్రీధర్, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (అర్వీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం (పి ఎస్ యు) జిల్లా అధ్యక్షుడు అయ్యన్న లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన చెందారు. ప్రజలకు, ప్రభుత్వానికి , రాజకీయ నాయకులకు వారధిలా పనిచేస్తూ సమాజంలో కుళ్లను వెలికితీస్తున్న జర్నలిస్టులపై దాడులు పెరుగుతూనే ఉన్నాయి. నేర చరితులను కట్టడి చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్న దానికి నిదర్శనమే ఈ హత్యలు. ప్రజాసంఘాలు, జర్నలిస్టు సంఘాలు ఖండిస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడం వల్లనే దారుణాలు పెరిగిపోతున్నాయని సామాన్యులు సైతం విమర్శలు ఎక్కుపెట్టడం వైఫల్యాలకు ఊతమిస్తోంది. జగన్మోహన్ రెడ్డి హత్యకు పాల్పడిన నిందితులను మరియు దీని వెనుక ఉన్న సూత్రధారులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి అని అన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు , మీడియా ప్రతినిధులు అలాగే ప్రజాసంఘాలు , విద్యార్థి యువజన సంఘాల నాయకులు,వేంకటేష్. తదితరులు పాల్గొన్నారు

# ప్రజల భద్రతే లక్ష్యం..

**కర్నూలులో విజిబుల్ పోలీసింగ్ ముమ్మరం**

**రాత్రి వేళల్లో విస్తృత తనిఖీలు అనుమానితులపై ప్రత్యేక నిఘా డ్రంకెన్ డ్రైవ్, లాడ్జిలపై దాడులు**








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)**
జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడం లక్ష్యంగా కర్నూలు పోలీసులు రాత్రి వేళల్లో విజిబుల్ పోలీసింగ్‌ను విస్తృతంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజాము వరకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా కర్నూలు ఒకటవ పట్టణ సీఐ జి. మారుతి శంకర్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం సమీపంలోని కొండారెడ్డి బురుజు వద్ద క్యూఆర్‌టీలు, బ్లూ కోల్ట్స్ సిబ్బందికి రాత్రి గస్తీ విధులపై దిశానిర్దేశం చేశారు. రాత్రి 11 గంటల తర్వాత దుకాణాలు మూసివేయడం పర్యవేక్షించడంతో పాటు, నగరంలోని ముఖ్య ప్రాంతాల్లో నిరంతరం పహారా నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టి, రాజ్ విహార్ సెంటర్ వద్ద డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. అలాగే మయూరి లాడ్జ్‌లో తనిఖీలు చేసి, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులు కాలినడకన పర్యటిస్తూ, పోలీసు వాహనాలతో సైరన్ మోగిస్తూ ప్రజల్లో భద్రతా భావన పెంచే ప్రయత్నం చేశారు. “మీ భద్రతే మా బాధ్యత” అనే నినాదంతో ప్రజలకు భరోసా కల్పించారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

# “బాబూ! టిఫిన్ బాగుందా?”

**అన్న క్యాంటీన్లలో కమిషనర్ ఆకస్మిక తనిఖీ**

**అల్పాహారం చేసి నాణ్యతపై ఆరా**

**ప్రజలతో మమేకమైన కమిషనర్ చల్లా ఓబులేసు**

**పారిశుద్ధ్యం, సేవల మెరుగుపై సూచనలు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)**
నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్న క్యాంటీన్లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ, ప్రజలతో మమేకమయ్యారు. “బాబూ.. టిఫిన్ బాగుందా? మీరు రోజూ ఇక్కడే తింటారా?” అంటూ స్థానికులతో స్నేహపూర్వకంగా మాట్లాడి సేవలపై ప్రత్యక్షంగా అభిప్రాయాలు తెలుసుకున్నారు.

బుధవారం ఉదయం కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌తో పాటు ముజఫర్ నగర్ రోడ్డులోని క్యాంటీన్‌ను ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించిన అనంతరం, ముజఫర్ నగర్ రోడ్డులోని అన్న క్యాంటీన్లో స్వయంగా టోకెన్ తీసుకుని అల్పాహారం చేశారు. అక్కడ భోజనం చేస్తున్న వారితో కలిసి కూర్చుని తింటూ, ఆహారం రుచి, నాణ్యతపై అభిప్రాయాలు సేకరించారు. కమిషనర్‌తో పాటు ఆయన సిబ్బంది, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు కూడా అల్పాహారం చేశారు. క్యాంటీన్ పరిసరాలను పరిశీలించిన ఆయన, తాగునీటిని శుభ్రమైన ప్రదేశాల్లో ఉంచాలని, డస్ట్‌బిన్‌లను ప్రతిరోజూ శుభ్రం చేయాలని అధికారులకు ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో భోజనం చేసే ప్రతి ఒక్కరూ సంతృప్తి చెందేలా నాణ్యత, పారిశుద్ధ్య ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ సమర్థవంతంగా నిర్వహించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, లోకేష్, ఎంజెల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకోసం ఎవరు ఏం చేశారో చర్చకు సిద్ధమా

**శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ నేతలకు ఎంఎస్ రాజు, పరిటాల శ్రీరామ్, పల్లె సింధూర రెడ్డి సవాల్**

**లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయింది జగన్ హయాంలోనే .. ఎంఎస్ రాజు -102 ప్రాజెక్టులు ఆపిన చరిత్ర వైసీపీ ది .. పరిటాల శ్రీరామ్ -గత ఐదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టును పట్టించుకోలేదు .. పల్లె సింధూర రెడ్డి**

**అనంతపురం సంక్షేమం, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎవరు ఎంత ఖర్చు పెట్టారో.. ఎవరి హయాంలో ప్రాజెక్టులు పూర్తవుతున్నాయో చర్చించేందుకు సిద్ధమా అని వైసిపి నాయకులకు టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు, ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సవాల్ విసిరారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో వైసీపీ నాయకులు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం మీద వారు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు.




**102 ప్రాజెక్టులను అర్థాంతరంగా ఆపేసిన చరిత్ర వైసీపీదే**

ఈ సమావేశంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి కానీ, రాయలసీమ ప్రాజెక్టుల గురించి కానీ, మాట్లాడేందుకు అర్హతలు లేని నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది వైసిపి వారు మాత్రమేనన్నారు. కానీ వారే ఇప్పుడు ప్రాజెక్టుల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. 365జీవోను తీసుకొచ్చి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న 102 ప్రాజెక్టులను అర్థాంతరంగా ఆపేసిన చరిత్ర వైసీపీదేనన్నారు. ఇందులో పేరూరు, భైరవానితిప్ప, జిల్లేడుబండ ప్రాజెక్టులు కూడా ఉన్నాయన్నారు. ఆరోజే రాయలసీమ ప్రాంతానికి చెందిన వైసిపి నాయకులు జగన్ మోహన్ రెడ్డిని నిలదీసి ఉంటే వారికి కొంచమైన ఈరోజు మాట్లాడేందుకు అర్హత ఉండేదన్నారు. తెలంగాణ సీఎం ఏదో మాట్లాడారని ఇప్పుడు యాగి చేస్తున్న.. వైసిపి నాయకులు ఆరోజు జగన్మోహన్ రెడ్డిని నిలదీసి ఉంటే సరైన సమాధానం దొరికేదన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మీ హయాంలో ఆగిపోతే అది చంద్రబాబు ఆపారని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టును వేగవంతం చేసి అనేక చెరువులకు గ్రావిటీ ద్వారా నీరు ఇచ్చామన్నారు. కానీ ఆ తర్వాత వచ్చిన వైసిపి నాయకులకు కనీసం వాటిని పట్టించుకునే తీరిక, ఓపిక లేకపోయిందన్నారు. ఆరోజు పూర్తిగా అలసత్వం వహించి ప్రాజెక్టులను గాలికి వదిలేశారన్నారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లాలో ఐదు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారని... కానీ కనీసం వారి హయాంలో ఒక నియోజకవర్గంలో ఒక ఎకరాకు కూడా అదనంగా నీరు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతోనే ఈరోజు హంద్రీనీవా ద్వారా ఎన్నో చెరువులకు నీరు అందుతోందని, వేలాది ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. అంతే కాకుండా రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు అందరికీ కనిపిస్తున్నాయన్నారు. రాత్రికి రాత్రి ఏది సాధ్యం కాదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక ప్రాధాన్యత వారిగా రాయలసీమ కోసం, ఇక్కడ ప్రజల కోసం అడుగులు వేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని శ్రీరామ్ హెచ్చరించారు....

**ఎక్కడ చర్చించేందుకైనా సిద్ధం.. ఎంఎస్ రాజు**

అధికారంలో ఉండగా సాగునీటి ప్రాజెక్టుల గురించి ఏమాత్రం పట్టించుకోని వైసీపీ నాయకులు ఇప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలతో డ్రామాలు చేస్తున్నారని శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎంఎస్ రాజు అన్నారు. అనంతపురంలో సభ నిర్వహిస్తే కనీసం 15 నిమిషాలు కూడా జనం ఉండలేదన్నారు. అందుకే పుట్టపర్తిలోని ఇళ్లలోనే రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభించే సమయంలోనే సరైన అనుమతులు లేవన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులతో పాటు సరైన డిపిఆర్లు కూడా లేకుండానే ప్రాజెక్టును ప్రారంభించారన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం దీనిపై కేసు వేస్తే అది 2002లోనే అంటే వైసిపి ప్రభుత్వంలోనే ఆగిపోయిందన్నారు. కానీ ఆరోజు దీనిపై సరైన కౌంటర్ వేయకుండా మూడేళ్లు నిద్రపోయారన్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అది తామే ఆపినట్లు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. గత ఇదేళ్లలో ప్రాజెక్టుల కోసం ఎంత ఖర్చు చేశారు.. హంద్రీనీవా ప్రాజెక్టు విషయంలో వారు సాధించిన పురోగతి ఏంటి ఇలాంటి అంశాలు చర్చించేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మీరు రెండు టేబుల్ సమావేశం నిర్వహించిన ప్రాంతానికైనా రావడానికి మేము సిద్ధమని మీకు చర్చించే ధైర్యం ఉందా అని ఆయన నిలదీశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన దానికి ఆయన వివరణ కూడా ఇచ్చారని.. ఆ తర్వాత కేటీఆర్ తో పాటు హరీష్ రావు చేసిన వ్యాఖ్యల గురించి మీరేం సమాధానం చెబుతారని ఆయన నిలదీశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన ఆస్తుల మీద జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎవరికీ తెలియకుండా వెళ్లి కేసీఆర్ తో కాఫీ తాగి వచ్చే సంతకాలు పెట్టిన విషయాన్ని ఏపీ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని రాజు అన్నారు. మరోవైపు అధికారంలో ఉండగా బీసీలపై దాడులు చేసి, హత్యలు జరిగినా పట్టించుకోని నాయకులు ఇప్పుడు బీసీ గళం నిర్వహిస్తున్నారని కామెంట్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీసీలకు రాజకీయంగా కానీ, ప్రభుత్వ పదవుల పరంగా కానీ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. వైసీపీ హాయంలో ఒకే సామాజిక వర్గానికి పదవులన్నీ ఇచ్చి.. ఈరోజు బీసీ గళం అంటే బీసీలే వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు....

**పట్టిసీమ కడితే కృష్ణా, గోదావరి ప్రాంత ప్రజలను రెచ్చగొట్టింది జగన్ కాదా..? పల్లె సింధూర రెడ్డి**

గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఏ ఒక్క ప్రాజెక్టు కూడా రాష్ట్రంలో పూర్తి చేసింది లేదని.. కనీసం నిర్వహణ, మరమ్మతులు కూడా సరిగా చూసుకో లేదని.. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శలు చేశారు. ఇప్పుడు ఆ పార్టీ నేతలు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడుతుంటే ప్రజలంతా నవ్వుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు అయినా ప్రారంభించింది ఎన్టీఆర్ అయితే.. దాన్ని పూర్తి చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనన్నారు. గత ఇదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం 14 నుంచి 15 వేల కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయించారన్నారు. ఈ రెండేళ్లలో 8వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టుల కోసం కేటాయించారన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని మూడుసార్లు వాయిదాలు వేసింది.. వైసిపి ప్రభుత్వం కాదా అని నిలదీశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టును వేగవంతం చేస్తూ కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చారన్నారు. టిడిపి హయాంలోనే 2700 కోట్ల రూపాయల కేంద్రం నుంచి పరిహారం తీసుకొచ్చారని గుర్తు చేశారు. కృష్ణా జలాలను మాకొద్దని లేఖ రాసింది ఎవరో కూడా ప్రజలకు బాగా తెలుసునని.. పట్టిసీమ కడితే కృష్ణా, గోదావరి ప్రాంతాల వారిని రెచ్చగొట్టింది జగన్ కాదా అని ఆమె ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టును సరిగా నిర్వహణ చూడకపోవడం వల్ల దానివల్ల ఎంత మంది చనిపోయారో రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. రాయలసీమ లిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు మీ హయాంలో ఆగిపోతే ఆ నెపాన్ని చంద్రబాబుపై నెట్టాలని చూస్తున్నారని... సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఆయన ఏం చేస్తున్నారన్నది రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారని సింధూర రెడ్డి స్పష్టం చేశారు.

# పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం పనికిరాదు

## స్వచ్ఛతపై రాజీ లేదు -నిర్లక్ష్యంపై చర్యలు తప్పవు: కమిషనర్ చల్లా ఓబులేసు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)**
నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం పనికిరాదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. స్వచ్ఛత పనుల్లో గణనీయమైన మార్పు తీసుకురావాలని, నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బుధవారం ఆయన కొండారెడ్డి బురుజు పరిసరాల్లోని 1వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించి, అనంతరం ఆనంద్ టాకీస్, సంతోష్ నగర్, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.
డ్రైనేజీ కాలువల్లో చెత్త వేయడం వంటి చర్యలు నగర శుభ్రతకు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్న ఆయన, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల్లో యూనిఫాం తప్పనిసరిగా ధరించాలని, విధుల్లో బదులుగా ఇతరులను నియమించడం అనుమతించబోదని స్పష్టం చేశారు.
పూల బజార్ ప్రాంతంలో చెత్త పేరుకుపోవడం, నిర్వాహకులతో సమన్వయం లోపించడం వంటి కారణాలతో 130వ సచివాలయ శానిటేషన్ కార్యదర్శి సి. మద్దిలేటికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే ఆనంద్ థియేటర్ సమీపంలో పాత దుకాణాల వద్ద అపరిశుభ్రత కొనసాగుతున్న నేపథ్యంలో 31వ సచివాలయ శానిటేషన్ కార్యదర్శి కే. సురేష్‌కు కూడా షోకాజ్ నోటీసు జారీ చేయాలని సూచించారు.
పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పనిముట్లు, హెల్త్ సేఫ్టీ కిట్లు వెంటనే అందించాలనీ, చెత్త సేకరణ వాహనాలను ఆలస్యం లేకుండా మరమ్మత్తులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇంటింటి చెత్త సేకరణలో సహకరించడం, తడి, పొడి, హానికర వ్యర్థాలను వేర్వేరుగా వర్గీకరించి అందించడం, డ్రైనేజీల్లో చెత్త వేయకుండా ఉండటం వంటి అంశాల్లో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు రమేష్, లోకేష్, రవి, అనిల్, ఎంజల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత సమస్యలపై అవగాహన సదస్సు

### సీఐ శ్రీనివాసులు.



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 29 రిపబ్లిక్ న్యూస్.**
తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్ ఆదేశాల మేరకు రైల్వే కోడూరు రూరల్ సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో
మహిళల భద్రత సమస్యలపై అవగాహన సదస్సు ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు నిర్వహించడం జరిగినది, ఈ సదస్సు బుధవారం ఓబులవారిపల్లి మండల అభివృద్ధి అధికారి సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్ యామిని రెడ్డి, మండల అభివృద్ధి అధికారి ఎం వి ఎన్ రాజేందర్ పాల్గొన్నారు, అనంతరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళల భద్రత సదస్సు పై జరుగుతున్న ఈ అవగాహన సదస్సులో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, ఈ నేపథ్యంలో మహిళలు స్వీయ భద్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఇంటి నుంచి ఉద్యోగరీత్యా మరియు షాపింగ్ ఇతరత్రా పనులపై బయట సంచరించే సమయంలో అనుమానిత వ్యక్తుల మరియు చైన్ స్నాచింగ్ నేరగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నప్పుడు దగ్గరలోని సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వడం ఎంతైనా అవసరమన్నారు, సైబర్ నేరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన మహిళలకు తెలియజేశారు, మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం నేరమని తల్లిదండ్రులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని కాదని మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే జరగబోయే సంఘటనలకు పూర్తి బాధ్యత తల్లిదండ్రులు వహించవలసి ఉంటుందని తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారని సూచించారు అత్యవసర సమయంలో సహాయం పొందేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన మహిళలకు తెలియజేశారు ,ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు మాట్లాడుతూ100 మరియు 112 ఎమర్జెన్సీ నెంబర్లకు కాల్ చేసి సహాయము పొందవచ్చని ఆయన తెలియజేశారు, కుటుంబ సమస్యలు తలెత్తినప్పుడు పెద్దల సహకారంతో పరిష్కరించుకోవడం ఉత్తమన్నారు మహిళలు ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం అవసరమని అన్నారు, మండల తాసిల్దార్ యామిని రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని కానీ భద్రత విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రయాణ సమయంలో బంగారు నగల విషయంలో అలర్ట్ గా ఉండాలన్నారు, బాల్య వివాహాలు నిరోధించాలని తల్లిదండ్రులు ఈ విషయంలో ముందడుగు వేయాలన్నారు బాల్య



వివాహాల వలన చిన్నతనంలోనే గర్భధారణ జరగడం ప్రమాదాలకు కారణమవుతున్నాయని అందుకే బాల్య వివాహ లను నిర్మూలించాలని అన్నారు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు మహిళలు చొరవ చూపడం ఎంతైనా అవసరమన్నారు మన భద్రత మన చేతుల్లోనే ఉందని అందుకు మహిళలు మేల్కోవాలని ఆమె పిలుపునిచ్చారు, మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఈ మహిళ ఆవేర్నెస్ కార్యక్రమానికి మండలంలోని 22 పంచాయతీల నుండి మహిళా సంఘాల కార్యకర్తలు ఐసిడిఎస్ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు మండల వైద్యాధికారి రూప, ఏపిఎం మల్లికార్జున రాజు మహిళల భద్రతపై పలు సూచనలు సలహాలు మహిళలకు తెలియజేయడం జరిగింది,

# "నీట్ "పరీక్ష ను ప్రశాంత వాతావరణం లో కట్టుదిట్టంగా నిర్వహించాలి.

### మే 3 ఆదివారం రోజున నీట్ పరీక్ష .

### ..జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



**కర్నూలుఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
మే నెల 3వ తారీకున " నీట్ " పరీక్ష ప్రశాంత వాతావరణంలో కట్టు దిట్టంగా జరిపించాలని సమావేశంలో అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీట్ పరీక్ష ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏ.సిరి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పరీక్ష వ్రాసే విద్యార్థులకు పరీక్ష హాల్ మంచి వాతావరణం తో పరిశుభ్రమైన గాలి, వెలుతురు తో ఉండాలని, శు భ్రమైన త్రాగునీరు అందుబాటులో ఉండాలని, పనికిరాని వస్తువులు, చెత్త లేకుండా పరీక్ష హాల్ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు.
నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు జరుగుతుందని, విద్యార్థులు అందరూ బయోమెట్రిక్ అటెండెన్స్ వేయించుకొని మరియు అన్ని తనిఖీలు చేయించుకుని మధ్యాహ్నం 1:30 గంటల లోగా పరీక్ష హాలు లోకి చేరుకోవాలని, పరీక్ష హాలులోకి ఎవరు కూడా సెల్ ఫోన్లు , ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తీసుకొని రాకూడదని వాటిని బయటనే పెట్టి రావాలని తెలిపారు. నీట్ పరీక్ష రోజు కరెంటు సరఫరా నిరంతరాయంగా కొనసాగాలని అందుకు కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని ట్రాన్స్కో వారిని ఆదేశించారు. ఒక ఏఎన్ఎం తో ఓ ఆర్ ఎస్ , పెయిన్ కిల్లర్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్ మొదలగు మందులతో ప్రతి సెంటర్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అవసరం మేరకు అంబులెన్స్ లు అందుబాటులో ఉంచుకోవాలని , నడవలేని అన్యదా సమర్థులైన విద్యార్థులకు వీల్ చైర్స్ సౌకర్యం అవసరం మేరకు కల్పించాలని డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజషన్ ఆఫీసర్ డాక్టర్ ఉమ ను ఆదేశించారు.నీట్ పరీక్ష రోజున కర్నూలు పట్టణంలో ఎక్కడ ట్రాఫిక్ కు అంతరాయం కలగకూడదని , పరీక్ష నిర్వహణకు కావలసిన బందోబస్తు కూడా ఏర్పాటు చేయాలని , అవసరమైన ప్రదేశాలలో దుకాణాలు మూయించాలని పోలీస్ వారిని ఆదేశించారు.
4,928 మంది విద్యార్థులు 16 కేంద్రాలలో పరీక్ష రాస్తూ ఉన్నందున వారి అవసరం మేరకు అన్ని పరీక్షా కేంద్రాలకు ఉదయం 11-30 గంటల నుండి కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ నుండి " నీట్ పరీక్ష స్పెషల్ " బస్సు గా పేరు పెట్టి బస్సులు నడపాలని ఆర్టీసీ ఆర్.ఎం శ్రీనివాసులు ను ఆదేశించారు.
ఈ సమావేశానికి డిఆర్ఓ చిరంజీవి , నీట్ పరీక్ష కోఆర్డినేటర్ లు పాయల్ ప్రియదర్శిని (ప్రిన్సిపాల్ కె.వి ) ,డాక్టర్ కే సత్యబాబు (ప్రొఫెసర్ ట్రిపుల్ ఐటి డిఎం ), ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు , ఎండోమెంట్ ఏసి సుధాకర్ రెడ్డి , ఏడి హ్యాండ్లూమ్స్ నాగరాజారావు , ఏడి డిజేబుల్ ఫాతిమారయిస్ , డి ఐ ఓ డాక్టర్ ఉమ , డిడి ఫిషరీస్ రంగనాథ్ బాబు, లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు , కర్నూలు రూరల్ తాహసిల్దార్ రమేష్ మరియు చీఫ్ సూపర్డెంట్ లు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు స్వచ్ఛపతం కార్యక్రమం




**ఓర్వకల్ ప్రతినిధి, ఏప్రిల్ 29,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** :బుధవారం రోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి ఆదేశంలో మేరకు కమిషనర్ పంచాయతీరాజ్ వారి సూచనల మేరకు ప్రతి బుధవారము స్వచ్ఛపతం అనే కార్యక్రమం ఏర్పాటుచేసి గ్రామమునకు చివర ఉన్నటువంటి రోడ్లలో ఉన్న చెత్తాచెదారమును తొలగించుటకు ఓర్వకల్లు నుండి కన్నమడకల వెళ్ళు రోడ్డు నందు ఏర్పాటు చేయబడిన కార్యక్రమమునకు వచ్చిన,జి. రమణారెడ్డి, ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా పరిషత్ కర్నూలు వారు మరియు ఎంపీడీవో నాగ అనసూయ , డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ అభివృద్ధి అధికారి ఓర్వకల్ వారు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొనడం అయినది. ఇప్పటినుండి ప్రతి బుధవారము రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెత్తాచెదారమును తొలగించే కార్యక్రమం ఏర్పాటు చేసి చెత్త రహిత గ్రామాలుగా తీర్చి దిద్దటం ప్రభుత్వ ధ్యేయమని తెలపడం అయినది

# విలేఖరి జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**చిప్పగిరి, ఏప్రిల్, 29, (రిపబ్లిక్ న్యూస్)**



చిత్తూరు జిల్లా వి.కోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి ను హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం చిప్పగిరి తహసిల్దార్ కార్యాలయంలో జర్నలిస్టులు ఆర్ఐ సునీత,సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే నియోజకవర్గ ఉపాధ్యక్షులు తిమ్మప్ప,మండల ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు కే.కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి సి.కృష్ణమూర్తి మాట్లాడుతూ శ్రీగంధం మాఫియా పై జగన్మోహన్ రెడ్డి వార్తలు రాశాడని,ఇది జీర్ణించుకోలేని కొందరు రౌడీ షీటర్లు జగన్మోహన్ రెడ్డిని హత్య చేశారని ఆరోపించారు. ఈ హత్య పై లోతుగా దర్యాప్తు చేయాలని అలాగే హత్య చేసిన వారిని,హత్య వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియాను అవినీతిపరులు అణిచివేయాలని ఇలా హత్యలకు పాల్పడడం పిరికిపంద చర్య అని అభివర్ణించారు. నిజాలను రాస్తే చంపేస్తారాంటూ వారు ప్రశ్నించారు. రోజురోజుకు మీడియాకు రక్షణ కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

### : జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

### తహసిల్దార్ సుదర్శన్ పర్యవేక్షణలో పనుల పురోగతి



**దేవనకొండ ఏప్రిల్ 29 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలో భూరీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులకు ఆదేశించారు. ఆదోని డివిజన్ పరిధిలో జరుగుతున్న రీ-సర్వే పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భూసంబంధిత వివాదాలను తగ్గించడంతో పాటుస్పష్టమైన హక్కుల నమోదు కోసం ఈ ప్రక్రియ కీలకమని పేర్కొన్నారు. దేవనకొండ మండలంలో జరుగుతున్న పనులను సమయానికి పూర్తి చేసేలా ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సర్వే పనులునిర్వహించాలని, ఖచ్చితత్వం పాటించాలని ఆయన స్పష్టం చేశారు. సర్వే సమయంలో రైతులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రీ-సర్వే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ తహసిల్దార్ సుదర్శన్, ఇతర రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలో రీ-సర్వే పనులు ప్రణాళిక ప్రకారం కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే రైతులు కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని తమ భూముల కొలతలపై అవగాహన పొందారు. అధికారులు ఇచ్చిన సూచనలను పాటిస్తూ సర్వే ప్రక్రియకు సహకరిస్తామని రైతులు తెలిపారు. సమగ్ర సమన్వయంతో అధికారులు, సిబ్బంది కలిసి పనిచేస్తే రీ-సర్వే పనులు త్వరితగతిన పూర్తి అవుతాయని జాయింట్ కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారతీయ జనతా పార్టీ బేతంచెర్ల టౌన్ అధ్యక్షులుగా టి.మోహన్ రావు ,భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా,గాజుల రమేష్ బాబు

**బేతంచెర్ల ప్రతినిధి, ఏప్రిల్ 29,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు , జిల్లా ఉపాధ్యక్షుడు సందు వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్, జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వీరిని మండల కమిటీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ప్రస్తుతం టౌన్ అధ్యక్షులుగా ఉన్న గుండా అశ్వర్థ నారాయణ మండల అధ్యక్షులుగా ఉన్నదాదాగాల ఆంజనేయులు వీరి ఇరువురిని ప్రమోషన్ మీద జిల్లా పార్టీకి బాధ్యతల్లో ప్రకటించనున్నారు. వీరి నలుగురికి భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ తరపున, భారతీయ జనతా పార్టీ బేతంచెర్ల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ మీ ఆధ్వర్యంలో మీ మీ చోరువుతో జిల్లాలో బేతంచెర్ల పేరుని ప్రథమ స్థానంలో నిలుపుతారని ఆకాంక్షిస్తున్నాం.

# బీజేపీ కాంగ్రెస్ లు కాల నాగులు

## వాటిని అంతం చేస్తేనే బాబాసాహెబ్ అంబేద్కర్ కి నిజమైన నివాళి

## ఈ జోన్ లోని నాలుగు పార్లమెంట్ లలో బీజేపీ కాంగ్రెస్ లను ఓడించాలని ప్రజలకు పిలుపు

## బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం




**ఆందోల్ ప్రతినిధి ఏప్రిల్ 29 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
బీజేపీ కాంగ్రెస్ లు కాల నాగులు వాటిని అంతం చేస్తేనే బాబాసాహెబ్ అంబేద్కర్ కి నిజమైన నివాళి అని బీఎస్పీ చీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జీ కుమారి మాయావతి గారి ఆదేశాల మేరకు తెలంగాణ లో జోన్ స్థాయి లో భారత రత్న బోదిసత్వ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి బహిరంగ సభ ను కరీంనగర్ పార్లమెంట్ కేంద్రం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభ కు ముఖ్య అతిథి గా బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం హాజరయ్యారు. ముందుగా నగరం లో కార్యకర్తలు ప్రజలతో ర్యాలీ గా సభ స్థలం కి చేరుకొని అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం ఈ బహిరంగ సభ ను ఉద్దేశించి అయన మాట్లాడుతూ ఈ రోజు దేశం లో రాష్టం లో చాలా పార్టీ లు బాబసాహెబ్ విగ్రహాలకు దండాలు వేసి అయన మీద ఎంతో ప్రేమ ఉన్నట్టు నటిస్తారు వారి కుట్రలో మనం పడిపోవద్దని అన్నారు. ఈ రాష్టం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ దేశం లో అధికారం లో ఉన్న బీజేపీ రెండూ కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానానికి వ్యతిరేకమైనవే అని అన్నారు.

**కాంగ్రెస్ బాబాసాహెబ్ ని ఓడించింది**
**బాబాసాహెబ్ కి భారత రత్న అవార్డు ఇవ్వకుండా అవమానపరిచింది**

సుదీర్ఘ కాలం కేంద్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ బాబసాహెబ్ ని రాజ్యాంగం రాయకుండా అడ్డుకున్నది. అయన ను రాజ్యాంగ పరిషత్ కి ఎన్నిక కాకుండా కుట్ర చేసింది. ప్రధానగా గాంధీ మరియు పటేల్ లు కుట్ర చేశారు అని అన్నారు. బెంగాల్ నుండి ఎన్నిక అయితే అయన గెలిచిన ప్రాంతం ను పాకిస్తాన్ లో కలిపింది అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కి. భారత రత్న అవార్డు ఇవ్వకుండా ఈ కాంగ్రెస్ పార్టీ అయన సేవలను ప్రతిభ ను అవమానపరిచింది అని అడ్వకేట్ నిషాని రామచంద్రశీ అన్నారు. అలాంటి కాంగ్రెస్ ని తెలంగాణ లో కూకటి వేళ్ళ తో సహా పెకిలించాలి అని పిలుపునిచ్చారు.

**బీజేపీ రాజ్యాంగం ను రద్దు చేయబోతుంది జాగ్రత్త :-**

ఇక బీజేపీ యొక్క మాతృ సంస్థ అయిన ఆర్ ఎస్ ఎస్ వారు ఏకంగా ఈ రాజ్యాంగం ను మేము అంగీకరించం ఏనాటికైనా ఈ రాజ్యాంగం రద్దు చేస్తామని తీర్మానం చేసుకొని అదే పనిలో ఉన్నారు. ఈ రోజు బీజేపీ ఎంపీ లు బహిరంగంగా బరితేగించి 400 ఎంపీ లను గెలిపిస్తే రాజ్యాంగం రద్దు చేస్తామని అంటున్నారు అని తెలిపారు. రాజ్యాంగం అయన రాయలేదు అని కొందరు సోషల్ మీడియా వేదిక గా మాట్లాడుతున్నారు అని అంటూ రాజ్యాంగ రచన ముసయిదా కమిటీ లో 7 గురు సభ్యులుంటే అంబేద్కర్ మినహా తక్కిన వారు ఒక్కరికి న్యాయ శాస్త్రం మీద పట్టు లేదు ఇద్దరేమో అనారోగ్యం గా ఉన్నారు. ఇద్దరేమో విదేశీ వ్యవహారాలు ఒక్కరేమో మరణించారు. ఇలా అందరూ ఆయనకు సహకారం అందించలేదన్నారు. అయన ఒక్కరే ఈ దేశానికి గొప్ప రాజ్యాంగం ను అందించగలిగారు అని అన్నారు. ఈ రాజ్యాంగం ను రద్దు చేసి మనుధర్మ శాస్త్రం ను తిరిగి అమలు చేయాలని బీజేపీ కుట్ర చేస్తుందని అన్నారు. ఈ రాజ్యాంగం రద్దు అయితే మనం అందరం బానిసలము అవుతామని అయన అన్నారు.మనుధర్మ శాస్త్రశీ మహిళలను బానిసలూ చేస్తే భారత రాజ్యాంగం మహిళలకు హక్కులు ఇచ్చిందాన్నారు. బీసీ లను కాంగ్రెస్ గాంధీ మోసం చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ కల్పించారని అన్నారు. కానీ బీసీ లను అంబేద్కర్ ఉద్యమం నుండి దూరం చేయాలని కాంగ్రెస్ బీజేపీ లు కుట్ర చేస్తున్నాయి అన్నారు. బీసీ లకు రాజ్యాంగం అమలు అయిన నుండి 43 ఏండ్ల పాటు రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డు కున్నది అన్నారు.

**బీజేపీ పాలన లో బహుజనుల పై హత్యలు అత్యాచారాలు పెరిగిపోయాయి**

కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ పాలనలో దేశం లో బహుజనుల పై హత్యలు అత్యాచారాలు పెరిగి పోయాయి అన్నారు. నరేంద్ర మోడీ దేశం ను అభివృద్ధి చేయాల్సింది పోయి ప్రభుత్వ సంస్థలను ఆదాని కి అమ్మేశాడు అని అన్నారు. రాజ్యాంగం ను రక్షించు కోకపోతే మనం బానిసలం అవుతామని అన్నారు.

**రాజ్యాంగమే బీఎస్పీ మేనిఫెస్టో**
**రాజ్యాంగ రక్షణ బీఎస్పీ ధ్యేయం**

ఈ దేశం లో భారత రాజ్యాంగంను మేనిఫెస్టో గా పెట్టుకున్న ఏకైక పార్టీ బీఎస్పీ అని అన్నారు. బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ను కాపాడే చిత్త శుద్ధి కేవలం బీఎస్పీ కి మాత్రమే ఉందన్నారు. అందుకే దేశం లో బహుజన ఉద్యమం ను బలోపేతం చేయాలని అంబేద్కర్ ఇచ్చిన ఓటు ను అమ్ముకోకుండా బీఎస్పీ కి వేసి మాయావతి గారిని ప్రధాన మంత్రి చేస్తేనే మనం మన రాజ్యాంగం భద్రంగా ఉంటుందన్నారు. ఈ సభలో కళాకారులూ పాడిన పాఠాలు హోరేట్టించాయి. జమ్మికుంట నుండి అంబాలా ప్రభు ఆధ్వర్యంలో వచ్చిన డప్పు కళ బృందం ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సభ ని విజయవంతం చేయాలని ఆదిలాబాద్ నుండి కరీంనగర్ వరకు 200 కిలోమీటర్లు సైకిల్ యాత్ర ద్వారా వచ్చిన రాజ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ సభ కి నల్లాల శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు ఈ సభలో జోన్ ఇంచార్జ్ లు మాతంగి అశోక్, ఎనగందుల వెంకన్న నీరడి ఈశ్వర్ గైని గంగాధర్ పల్లె ప్రశాంత్ గౌడ్ పార్లమెంట్ ఇంచార్జ్ లు కళ్లేపల్లి రాజేందర్ దొడ్డ సమ్మయ్య దొడ్డే శ్రీనివాస్ బోయిని బాబు నీరడి లక్ష్మన్ సాలం బిన్ హాసాన్ తుడిచర్ల సంజీవ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బొల్లంపెల్లి సంపత్ నిజామాబాదు జిల్లా అధ్యక్షులు సింగడే పాండు నాలుగు పార్లమెంట్ ల ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవనకొండ సమస్యలు - లోకేష్ దృష్టికి వినతి పత్రం

**దేవనకొండ ఏప్రిల్ 29 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్, మంగళగిరిలో నారా లోకేష్ గారు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా దేవనకొండ మండల ప్రజల తరఫున పలు కీలక సమస్యల పరిష్కారం కోరుతూ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించాను.వెనుకబడిన మండలంగా ఉన్న దేవనకొండలో ప్రాథమిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉంది. ముఖ్యంగా:బీసీ, ఎస్సీ విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలు లేవు ఉన్న DNT హాస్టల్ మూతపడింది ఉర్దూ పాఠశాల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది క్రీడా మైదానం లేక యువత




ఇబ్బందులుపడుతున్నారు ఈ పరిస్థితుల్లో వెంటనే ప్రభుత్వ విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసాను.అదేవిధంగా **మండల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు:** తాగునీటి తీవ్ర సమస్య కొన్ని గ్రామాల్లో యురేనియం (యురేనియం ) అధిక స్థాయిలు ప్రజల ఆరోగ్యానికి ముప్పువరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రమాణాలకంటే ఎక్కువగా నీటిలో హానికర పదార్థాలుడ్రైనేజీ, రోడ్లు మరియు ప్రాథమిక వసతుల కొరతఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుని, ప్రజలకు శుద్ధమైన తాగునీరు మరియు మౌలిక సదుపాయాలు అందించాలనీ గట్టిగా కోరాము.ఈ విషయాలను శ్రద్ధగా విన్న నారా లోకేష్ గారు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.దేవనకొండ వంటి వెనుకబడిన మండలాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రజల సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

# తిరుమల ఎక్స్‌ప్రెస్ సేవలు గుంతకల్లు వరకు విస్తరణ

**జిల్లా ప్రజలకు మరో కీలక రైల్వే సౌకర్యం-ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారి కృషి**

**మే 12న ఎంపీ చేతుల మీదుగా రైలు ప్రారంభోత్సవం**



**అనంతపురం / గుంతకల్లు, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
తిరుమల ఎక్స్‌ప్రెస్ సేవలు గుంతకల్లు వరకు విస్తరించనున్నాయని ఎంపీ అంబికా పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా నిరంతర కృషి ఫలితంగా రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కడప, విశాఖపట్నం మధ్య నడుస్తున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 18521/18522) సేవలను గుంతకల్లు వరకు విస్తరించడం జరిగింది.

**విశాఖపట్నం సహా ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రయాణ సౌకర్యం**

ఈ నిర్ణయం ద్వారా ఇకపై తిరుమల ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు విశాఖపట్నం మధ్య సాధారణ షెడ్యూల్ ప్రకారం నడవనుంది. గుంతకల్లు రైల్వే స్టేషన్ నుండి ప్రతి రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు ఈ రైలు బయలుదేరనుంది.ఈ రైలు సేవల విస్తరణ కోసం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు రైల్వే మంత్రిత్వ శాఖ, సంబంధిత అధికారులతో పలుమార్లు చర్చలు జరిపి అనంతపురం జిల్లా ప్రజల అవసరాలను వివరించారు. ఆయన కృషి ఫలితంగానే ఈ సేవలను గుంతకల్లు వరకు విస్తరించేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది.మే 12న ఈ రైలును గుంతకల్లు రైల్వే స్టేషన్ లో ఈ రైలు సేవలను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జెండా ఊపి ప్రారంభించనున్నారు.ఈ రైలు సేవల విస్తరణతో అనంతపురం జిల్లా ప్రజలకు విశాఖపట్నం సహా ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుంది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, భక్తులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయి.ఈ సందర్భంగా ఎంపీ అంబికా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ , కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తదితరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# నగరంలో ఉండే ప్రధాన కూడళ్లలో సుందరీకరణ పనులు చేపట్టండి.

**..నగరంలో చేపడుతున్న నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి. -..జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**

**కర్నూలు,ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
కర్నూలు నగరంలో ఉండే ప్రధాన కూడళ్లలో సుందరీకరణ పనులు చేపట్టాలని, నగరంలో ఉండే ప్రతి ఒక్క వీధి సుందరీకరణంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని బంగారుపేట ప్రధాన కూడలిలో మెరిడియన్ వద్ద మొక్కల సుందరీకరణ, ఎన్ఆర్ పేట లో మున్సిపల్ నూతన కార్యాలయం నిర్మాణ పనులు పరిశీలన, ఉల్చాల వై జంక్షన్ లో చేపట్టనున్న అభివృద్ధి పనులను, బళ్లారి చౌరస్తా వద్ద బస్టాండ్ అనుసంధాన రోడ్డు పనులు, కిడ్స్ వరల్డ్, కేసి కెనాల్ పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ బంగారు పేట ప్రధాన కూడలిలో మెరిడియన్ ను పరిశీలిస్తూ డివైడర్లలో మట్టి పైకి ఎగరకుండా గడ్డి పెంచాలన్నారు. కొత్త కొత్త మొక్కలను నాటి విధంగా చర్యలు తీసుకోవాలని అదే విధంగా డివైడర్లకు పెయింటింగ్ వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ ఇంజినీర్ లను ఆదేశించారు. నగరంలో ఉండే ప్రతి ఒక్క వీధి సుందరీకరణంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఆర్ పేట వద్ద చేపడుతున్న నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత పాటించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఉల్చాల వై జంక్షన్‌లో అభివృద్ధి పనులను త్వరగా చేపట్టాలని, అక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే షిఫ్ట్ చేయాలని కలెక్టర్ విద్యుత్ శాఖ ఎస్ఈ ను ఆదేశించారు. బళ్లారి చౌరస్తాలో బస్టాండ్‌ను అనుసంధానించే రోడ్డు పనులను పరిశీలిస్తూ ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా పనులను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ రోడ్డు అభివృద్ధి ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గి, రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. కిడ్స్ వరల్డ్ పార్క్ ను పరిశీలిస్తూ పార్క్ యొక్క నిర్వహణ బాగా చేస్తే ఎక్కువ మంది ప్రజలు వచ్చే అవకాశం





ఉంటుందన్నారు. మే చివరి నాటికి కిడ్స్ వరల్డ్ నిర్వహణ మెరుగు పరచాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్ లో నీరు శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆనంద్ థియేటర్ సమీపంలో ఉన్న కెనాల్ పైభాగంలో ఆర్ట్ పెయింటింగ్ వేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.
నగరంలో చెత్త ఎక్కువగా పేరుకుపోయే ప్రాంతాలు అన్నింటినీ క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. కేసీ కెనాల్ లోకి చెత్త వేయకుండా ఏర్పాటు చేసిన గ్రిల్స్ కొన్ని చోట్ల పాడయ్యాయని, వాటిని వెంటనే రిపేర్ చేయించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నంద్యాల చెక్ పోస్ట్ వద్ద జరుగుతున్న రోడ్డు పనులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న టీడీఆర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఓపెన్ స్పేస్ లు ఉన్న ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. నగర అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతమవుతాయని, అందరూ కలిసి కర్నూలును పరిశుభ్రమైన, సుందరమైన, పచ్చని నగరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్ల ఓబులేష్, ఎస్ఈ రమణ మూర్తి, డిప్యూటీ ఇంజనీర్ కృష్ణ లత, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మసీదులకు పొజిషన్ సర్టిఫికెట్ల మంజూరు చేయండి

## తహసిల్దార్ ను కోరిన యం.యం.డి. ఇమామ్



**శ్రీ సత్యసాయి / ధర్మవరం, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని పలు మసీదులకు సంబంధించి 'పొజిషన్ సర్టిఫికెట్లు' మంజూరు చేయాలని ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ (ఎంఎండీఏ) ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు ఎంఎండీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ (కేకేసీ) జిల్లా ఇన్‌చార్జ్ యం.యం.డి. ఇమామ్ మైనార్టీ సోదరులతో కలిసి ధర్మవరం ఇన్‌చార్జ్ తహశీల్దార్ సురేష్‌ను కలిసి సమస్య వివరించారు.

**వేతనాల కోసం తప్పనిసరిగా పొజిషన్ సర్టిఫికెట్లు ఉండాలి**

ఈ సందర్భంగా యం.యం.డి. ఇమామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు ఆదేశాల మేరకు మసీదుల వివరాలను ఉమ్మిద్ పోర్టల్‌లో ఆన్‌లైన్ నమోదు చేయాల్సి ఉందన్నారు. ఇందుకు సంబంధించి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు రెవిన్యూ డివిజనల్ అధికారికి పంపిన ఉత్తర్వులను తహశీల్దార్‌కు అందజేసినట్లు తెలిపారు. మసీదుల ఇమామ్‌లు, మోజన్లకు వక్ఫ్ బోర్డు ద్వారా ప్రతి నెల వేతనాలు చెల్లించాలంటే తప్పనిసరిగా పొజిషన్ సర్టిఫికెట్లు అప్లోడ్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యం కాకుండా వెంటనే సంబంధిత మసీదులకు పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై ఇన్‌చార్జ్ తహశీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎండీఏ టౌన్ అధ్యక్షుడు ముల్లా ఫారూక్, ఇస్మాయిల్, అఫ్సర్‌తో పాటు పలు మసీదుల ముతవల్లీలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యం

**నంద్యాల జిల్లా పట్టణ కేంద్రంలో అర్ధరాత్రి ఆకస్మిక తఖీలు**

**నిరంతరం అప్రమత్తంగా ఉంటూ గస్తీ నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ...**





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 29, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పట్టణ కేంద్రంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టడం జరిగింది. నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా అర్ధరాత్రి పట్టణంలోని బొమ్మలసత్రం,రైల్వే స్టేషన్, నూనెపల్లి, సాయిబాబా నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో,హరిజనవాడ రైల్వే ట్రాక్, ఆటోనగర్ మొదలగు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిశీలన: అర్ధరాత్రి వేళలో పట్టణంలోని ప్రధాన కూడళ్లు, అనుమానిత ప్రాంతాలు, శివారు ప్రాంతాలను ఎస్పీ స్వయంగా సందర్శించి భద్రతా పరిస్థితులను సమీక్షించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక పనులకు పాల్పడే వారిపై మరియు మాదకద్రవ్యాల పై నిఘా ఉంచుతూ రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. నేరాల నియంత్రణలో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి భయం లేకుండా పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ రక్షణ కల్పించాలని అధికారులను ఆదేశించారు. సిబ్బందికి దిశానిర్దేశం: విధుల్లో అలసత్వం వహించకూడదని, గస్తీని మరింత ముమ్మరం చేయాలని, క్షేత్రస్థాయిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వారి కదలికలపై తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటుచేసిన పాయింట్ లలో సంతకాలు చేయడంతో పాటు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ గస్తి నిర్వహించాలని అధికారులకు మరియు పోలీస్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

**ఎన్‌హెచ్-40పై సంయుక్త తనిఖీలకు శ్రీకారం**

**29 ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు - వేగవంతమైన పరిష్కారానికి చర్యలు**

**నెల రోజుల్లో 'ప్రమాద రహిత జిల్లా' లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**








**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో జాతీయ రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్లపై సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి సంయుక్త తనిఖీ కోసం నిర్వహించిన బస్సు యాత్రను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ గారితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జాతీయ రహదారులు గుర్తించిన బ్లాక్ స్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ నంద్యాల జిల్లాను నెల రోజుల్లో 'ప్రమాద రహిత జిల్లా' గా తీర్చిదిద్దేందుకు "బ్లాక్ స్పాట్ పరిశీలన యాత్ర"ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొంటూ, ప్రమాదాల నియంత్రణకు సమగ్ర చర్యలు అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు.

**ప్రమాదాల గణాంకాలు**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గత రెండేళ్లుగా పెరుగుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. 2024 సంవత్సరంలో మొత్తం 542 ప్రమాదాలు సంభవించగా, 271 మంది మృతి చెందారన్నారు. 2025లో ప్రమాదాల సంఖ్య 567కి పెరిగి, మరణాలు 296కి చేరాయన్నారు. ఈ పరిస్థితి పట్ల కలెక్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.


**బ్లాక్ స్పాట్ల గుర్తింపు**

జిల్లా వ్యాప్తంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న 29 బ్లాక్ స్పాట్లను అధికారులు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. వాటిలో ఎన్‌హెచ్-40పై 9, ఎన్‌హెచ్-44పై 7, నంద్యాల పట్టణ పరిధిలో 6, ఎన్‌హెచ్-340జ మరియు 544ణపై కలిపి 7 బ్లాక్ స్పాట్లు ఉన్నాయన్నారు. ఈ బ్లాక్ స్పాట్లను త్వరితగతిన సరిదిద్దేందుకు నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బి, పోలీస్, ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ శాఖల మధ్య సమన్వయం పెంచుతున్నట్లు తెలిపారు. వచ్చే ఒక నెలలో గుర్తించిన సమస్యలను పరిష్కరించి, నంద్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. వాహనదారులు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, జంక్షన్ల వద్ద అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం, ద్విచక్ర వాహనదారులు డ్రైవర్‌తో పాటు వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్‌గా ఈ "బ్లాక్ స్పాట్ పరిశీలన యాత్ర" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను అధికారులు స్వయంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పోలీస్ శాఖతో పాటు ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు టోల్ గేట్ సిబ్బంది కలిసి పనిచేస్తున్నట్లు వివరించారు. జంక్షన్ల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, ముఖ్య ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు అమర్చడం, రాత్రి సమయంలో దృశ్యమానత పెంచేందుకు తగిన లైటింగ్ సౌకర్యాలు కల్పించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే ఒక నెలలో అన్ని భద్రతా చర్యలను పూర్తి చేసి, నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఏఐ పీడీ బి. అశోక్ కుమార్, ఆర్‌ఈపీఎల్ ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్ వంగర, ఆర్‌ఈపీఎల్ ఆపరేషన్ మేనేజర్ శ్రీనివాసులు, ఆర్‌ఈపీఎల్ రూట్ మేనేజర్ నరియేరవారా రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, సబ్ డివిజనల్ ఏఎస్పి, ప్రాంతీయ రవాణా అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి హత్య దారుణం

**- జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి**

**- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేత**




**నంద్యాల ఏప్రిల్ 29( రిపబ్లిక్ న్యూస్)**
చిత్తూరు జిల్లా వీ. కోట ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి హత్య బాధాకరమని, హత్య చేసిన వారిని, ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాం సుందర్ లాల్, ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలంబాబు, ఏపీయూడబ్ల్యూజే గౌరవాధ్యక్షులు ఎం. జనార్దన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మధుబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్. ఉస్మాన్ బాషా, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు మద్దిలేటి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగేంద్ర, ఏపీయూడబ్ల్యూజే పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాజకుమార్ రెడ్డి, వైపై భాషాలు, ట్రెజరర్ మాలిక్ సీనియర్ పాత్రికేయులు, జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియాపై జగన్మోహన్ రెడ్డి ఇటీవల వార్తలు రాశారన్నారు. అయితే ఇది జీర్ణించుకోలేని వ్యక్తులే జగన్మోహన్ రెడ్డిని హత్య చేశారన్న అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. అందుకే ఈ హత్యపై లోతుగా దర్యాప్తు చేయాలని, హత్య చేసిన వారిని, ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టులపై హత్యలు, దాడులు మాత్రం ఆగడం లేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం స్పందించి జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా కూడా జర్నలిస్టుల సంక్షేమానికి గతంలో కమిటీలు ఉండేవని, ప్రస్తుతం వాటిని కూడా పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, పట్టణ ఉపాధ్యక్షులు, కార్యదర్శుల తో పాటు సీనియర్ పాత్రికేయులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల కింద 24 మందికి ఏపీఎస్ఆర్టీసీలో ఉద్యోగాలు

**కండక్టర్ పోస్టులకు నియామక ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్ డా. ఏ. సిరి**

**జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అభ్యర్థులకు సూచనలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 29)**
జిల్లాలో కారుణ్య నియామకాల ప్రక్రియలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ లో 24 మంది అభ్యర్థులకు కండక్టర్ ఉద్యోగాలను మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి నియామక ఉత్తర్వులను అందజేశారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ నియామక ఉత్తర్వులు అభ్యర్థులకు అధికారికంగా అందించబడ్డాయి. ఈ సందర్భంగా కలెక్టర్ అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ, ఈ అవకాశం వారి జీవితంలో కీలక మలుపుగా మారాలని ఆకాంక్షించారు.ఉద్యోగం ఒక మంచి అవకాశమని, దాన్ని సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. క్రమశిక్షణతో పనిచేస్తూ, అనుభవాన్ని పెంపొందించుకోవడం ద్వారా పదోన్నతులు సాధించవచ్చని తెలిపారు. ప్రారంభ దశ నుంచే అన్ని అంశాలను నేర్చుకుని తమ కెరీర్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవ వల్లే తమకు ఈ ఉద్యోగ అవకాశాలు లభించాయని అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎమ్ శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాల పిఓ రామకృష్ణతో పాటు అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభల పొలిటికల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా కండే శ్యాంసుందర్ నియామకం

**హర్షం వ్యక్తం చేస్తున్న నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు**



**నంద్యాల ఏప్రిల్ 29 (రిపబ్లిక్ న్యూస్) :** ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు, మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండే శ్యామ్ సుందర్ లాల్ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభల పొలిటికల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా నియామకం అయ్యారు గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో నంద్యాల పట్టణంలో 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి శ్యాంసుందర్ సంచలనం సృష్టించారు అనంతరం సార్వత్రిక ఎన్నికలలో యువ నాయకులు ప్రస్తుతం మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు నంద్యాలలో టిడిపి నాయకులను అందరినీ ఒకే తాటిపైకి తీసుకొని రావడంలో కీలక పాత్ర పోషించి ప్రస్తుత న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ విజయంలో భాగమయ్యారు జిల్లాలో ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండి ఆర్యవైశ్యులలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభల పొలిటికల్ అడ్వైజ్ కమిటీ చైర్మన్గా ఎన్నిక కావడంలో జిల్లాలోని ఆర్యవైశ్య సంఘాల నాయకులు హర్షం

# హైకోర్టు ఏజీపీ ల గౌరవ వేతనం 25 శాతం పెంపు

**రూ.44,000 నుండి రూ.55,000 కు పెంచుతూ సీఎం నిర్ణయం**

**జిల్లా కోర్టుల్లో జీపీ లు, ఏజీపీలకు కూడా పెంచే ప్రతిపాదన**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**





**అమరావతి, ఏప్రిల్ 29( రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టులో పనిచేస్తున్న ఏజీపీల ( అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు) గౌరవ వేతనాన్ని 25 శాతం పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.
హైకోర్టు ఏజీపీలకు ప్రస్తుతం ఇస్తున్న వేతనం మొత్తం రూ.44,000 నుండి రూ.55,000 కు పెంచుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.
వీరితోపాటు జిల్లా కోర్టుల్లో పనిచేస్తున్న జీపీలు, ఏజీపీలకు కూడా వేతనాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు పంపవలసిందిగా సియం ఆదేశించినట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.రాష్ట్రంలో 86 మంది దాకా ఏజీపీలు ఉన్నారని, వారి గౌరవ వేతనం పెంపుతో ప్రభుత్వం పై సంవత్సరానికి రూ. 1,13,52,000/- అదనపు భారం పడుతుందని మంత్రి తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా లా ఆఫీసర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పెంపుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు. గౌరవ వేతనం పెంపుదలకు కృషి చేసిన న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి ని అభినందిస్తూ జిల్లా కోర్టుల్లో జీపీలు, ఏజీపీలకు కూడా గౌరవ వేతనం పెంపుదలను వర్తింప చేయడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

# నంద్యాల జిల్లాలో పరిశ్రమల విస్తరణకు కలెక్టర్ దిశానిర్దేశం

**నూతన పరిశ్రమలతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు**

**పరిశ్రమల స్థాపనతో జిల్లా అభివృద్ధి వేగవంతం - కలెక్టర్ రాజకుమారి**

**జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయని వెల్లడి**





**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 29 రిపబ్లిక్ న్యూస్**జిల్లాలో నూతన పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో రాయలసీమ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపిస్తే మార్కెటింగ్ అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని అన్నారు. పరిశ్రమల శాఖ అధికారులు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమల స్థాపనకు చురుకుగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక పరిస్థితులు, వనరులను దృష్టిలో ఉంచుకొని ఏ రకమైన పరిశ్రమలు స్థాపిస్తే మంచి మార్కెట్ లభిస్తుందో అధ్యయనం చేసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నంద్యాల జిల్లాలో పరిశ్రమల స్థాపనకు దాదాపు ఆరు లక్షల ఎకరాల భూమి అందుబాటులో ఉందని కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యంగా బనగానపల్లె, డోన్, బేతంచెర్ల, ప్యాపిలి వంటి వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అక్కడి యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు (అగ్రి-బేస్డ్ ఇండస్ట్రీస్) ఏర్పాటు చేయడం ద్వారా మరింత ఉపాధి సృష్టి సాధ్యమవుతుందని అన్నారు. ఫ్యాక్టరీలకు అవసరమైన విద్యుత్ సరఫరా సమృద్ధిగా అందించాలనీ, ప్రస్తుతం ఫ్యాక్టరీలకు అందిస్తున్న విద్యుత్ సామర్థ్యంపై పూర్తి వివరాలను సమర్పించాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. నిప్పాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టెంట్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధికి అనుకూలమైన వనరులు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. సెమీకండక్టర్ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు మరియు డ్రై పోర్ట్ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్ & బి ఈఈ మదన్ గోపాల్, పరిశ్రమల శాఖ జీఎం మహబూబ్ బాషా, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ నాగేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com